మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 96 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## కాళేశ్వరంపై బహిరంగ విచారణ

**- సిద్ధమవుతోన్న పీసీ ఘోష్ కమిటీ - అఫిడవిట్ల పరిశీలన తర్వాత చర్యలు**



హైదరాబాద్, (ప్రజా మంటలు): కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ శుక్రవారం మరోసారి రాష్ట్రానికి వచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు మిగతా 2లో..

# త్వరలోనే జాబ్ క్యాలెండర్

- అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది
- గత ప్రభుత్వం లాగా మేం తప్పులు చేయబోం: సీఎం రేవంత్ రెడ్డి
- కొన్ని పార్టీలు, స్వార్థ పూరిత శక్తుల కుట్రలకు నిరు ద్యోగులు బలి కావొద్దని హితవు



హైదరాబాద్, (ప్రజా మంటలు): ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావద్దని నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్లు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా.. ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటిని అధిగమించిందని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే లో చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల మిగతా 2లో..

# నీట్‌ను రద్దు రద్దుచేయలేం

**- సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): నీట్ యూజీ పరీక్షను రద్దు చేయలేమని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పరీక్ష రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. పరీక్ష గోప్యతకు భంగం కలిగినట్లు సరైన ఆధారాలు లేనందున మొత్తం పరీక్షను రద్దు చేయడం సహేతుకం కాదని పేర్కొంది. పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు కేంద్రం న్యాయస్థానానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్ లీకేజీలో నిందితులను అరెస్టు చేశామని.. ఈ అంశంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించామని తెలిపింది. భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లేవని.. మొత్తం నీట్ పరీక్షను రద్దు చేయడం సరికాదని చెప్పింది.

### ఆగస్టు 11న రెండు విడతల్లో నీట్ పీజీ పరీక్ష

**నీట్ పీజీ పరీక్ష షెడ్యూల్ విడుదల**

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పీజీ పరీక్ష షెడ్యూల్ విడుదల చేసింది. ఆగస్టు 11న రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్టీయే పేర్కొంది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ అంశం దేశవ్యాప్తంగా వివాదం రేపిన విషయం తెలిసిందే. దీంతో జులై 23న జరగాల్సిన నీట్ పీజీ పరీక్షను ముందు జాగ్రత్త చర్యగా వాయిదా వేసింది ఎన్టీయే. ప్రస్తుతానికి, మెడికల్ ప్రవేశ పరీక్ష నిర్వహణ సంస్థ మిగతా 2లో..

# నిర్వాహకుల తప్పిదమే..

**- తగిన ఏర్పాట్లు చేయకపోవడంతోనే హాథ్రస్ తొక్కిసలాట - దర్యాప్తు అధికారుల వెల్లడి**
**- మృతుల కుటుంబాలకు రాహుల్ పరామర్శ - ఘటనను రాజకీయం చేయదలచుకోలేదని వ్యాఖ్య**
**- భాధితులకు గరిష్ట పరిహారమివ్వాలని డిమాండ్**



లక్నో (ప్రజా మంటలు): లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ శుక్రవారం హత్రాస్‌ను సందర్శించి, తొక్కిసలాట మృతుల కుటుంబాలను పరామర్శించారు. మతపరమైన కార్యక్రమానికి తగిన పోలీసు ఏర్పాట్లు చేయలేదని, ఇదే తొక్కిసలాటకు దారితీసిందని మృతుల బంధువులు చెప్పారని మిగతా 2లో..

# రైతుభరోసాపై అభిప్రాయసేకరణ

**- పథకంపై రైతు సంఘాలు, నిపుణులతో చర్చలు**
**- ఈనెల 11 నుంచి 16 వరకు మంత్రి క్షేత్రస్థాయి పర్యటనలు**
**- కౌలు రైతులకు వర్తింపుపై సమాలోచనలు**
**- విధివిధానాలపై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ**



హైదరాబాద్, (ప్రజా మంటలు): రైతుభరోసాపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు మంత్రులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయనున్నారు. ఈనెల 11 నుంచి 16 వరకు జిల్లాలకు వెళ్లి రైతులు, నిపుణులను కలవనున్నారు. రైతుభరోసాపై ఏర్పాటైన కేబినెట్ కమిటీ ఇవాళ సచివాలయంలో సమావేశమైంది. కమిటీ ఛైర్మన్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చించారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా రైతుభరోసా విధివిధానాలు, అర్హతలకు ఖరారు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయపడింది.కౌలు రైతులకు రైతుభరోసా ఎలా ఇవ్వాలనే అంశంపై కూడా రైతు సంఘాలు, నిపుణులతో చర్చించనున్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే మంత్రులు వారం పాటు జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 16న మరోసారి సమావేశమై విధివిధానాలు ఖరారు చేసిన అసెంబ్లీలో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.



## ఛత్తీస్‌గఢ్‌లో విషాదం..

**విషవాయువు పీల్చి ఐదుగురు మృతి**

చంపా (ప్రజా మంటలు): ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జంజ్‌గిర్–చంపా జిల్లా కికిర్దా గ్రామంలో బావిలో విషవాయువులు పీల్చడంతో ఐదుగురు మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం ఉదయం బావిలో పడిపోయిన చెక్క స్ట్రిప్ తీసేందుకు ప్రయత్నించి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఓ చెక్క స్ట్రిప్ బావిలో పడిపోవడంతో దానిని తీసేందుకు జైస్వాల్ అందులోకి దిగాడు. జైస్వాల్ ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు బావిలోకి చూశారు. అయితే మిగతా 2లో..

# నేడు 2 రాష్ట్రాల సీఎంల భేటి

**- విభజన అంశాలపై కీలక చర్చలు**
**- ప్రజాభవన్ వేదికగా సమావేశం**
**- నివేదికలు సిద్ధం చేసిన అధికారులు**
**- షెడ్యూలు 9, షెడ్యూలు 10 సంస్థల విభజనపై చర్చ!**
**- విద్యుత్తు సంస్థలకు బకాయిలపైనా చర్చలు**
**- సాయంత్రం భేటీలో పాల్గొననున్న అధికారులు**



హైదరాబాద్, (ప్రజా మంటలు): నేడు 2 రాష్ట్రాల రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న శుభముహూర్తం వచ్చింది. రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లు... అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శనివారం చర్చకు కూర్చోనున్నారు. ఈ తరుణం కోసం అంత ఎదురు చూస్తుండగా ప్రజాభవన్‌లో ఏర్పాట్లు చేశారు. సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్యలు చేపట్టనున్నారు. చర్చించి పరిష్కరించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు లేఖకు సానుకూలంగా స్పందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి లేఖ పంపారు. 'చర్చించుకుందా రండి' అంటూ ఆహ్వానం పంపారు. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. కాగా, విభజనకు సంబంధించి అపరిష్కృత మిగతా 2లో..


## మేడిగడ్డకు వరద..

**- తాత్కాలిక పనులకు అంతరాయం**

మహదేవ్‌పూర్ (ప్రజా మంటలు): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి వరద తాకిడి పెరగడంతో తాత్కాలిక మరమ్మతులకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ప్రవాహ ఉధ్ధృతి వల్ల ఏడో బ్లాక్‌లో సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచన మేరకు పనులు సాగుతున్నాయి. మిగతా 3లో..


## కవిత మళ్లీ నిరాశే..

**- సీబీఐ కేసులో 18 వరకు జుడీషియల్ కస్టడీ పొడిగింపు**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరో సారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్ట్ పొడగించింది. నేటితో కవిత మిగతా 2లో..

## ప్రజా నాడి




# బ్రిటన్ ఎన్నికల్లో రిషి సునాక్ ఓటమి

**- లేబర్ పార్టీ అద్భుత విజయం**
**- కన్జర్వేటివ్ పార్టీకి ఘోర పరాజయం**
**- ఓడిపోయిన ఇద్దరు ప్రవాస భారతీయ అభ్యర్థులు**
**- స్టార్మర్‌కు ప్రధాని మోదీ అభినందనలు**




లండన్ (ప్రజా మంటలు): బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని రిషి సునాక్ ఓటమి పాలయ్యారు. గత 14 ఏళ్లుగా ఎదురులేని కన్జర్వేటివ్ పార్టీకి ఈసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 4న ఎన్నికలు ముగియగా శుక్రవారం ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ ఎన్నికల్లో లేబర్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించింది. ఆ పార్టీ తరఫున కీర్ స్టార్మర్ ప్రధాని అభ్యర్థిగా ఉన్నారు. ఈ పార్టీ మెజార్టీ మార్క్ దాటి 360కి పైగా స్థానాలను కైవసం చేసుకోగా.. ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ 80 సీట్లకు పైగా విజయం సాధించింది. అధికారం చేజిక్కించుకోవాలంటే 326 స్థానాల్లో గెలుపొందాలి. ఈ రెండు ప్రధాన పార్టీలతో పాటు లిబరల్ డెమోక్రాట్లు, గ్రీన్ పార్టీ, స్కాటిష్ నేషనల్ పార్టీ, ఎస్‌డీఎల్‌పీ, డెమోక్రాటిక్ యూనియనిస్ట్ పార్టీ, షిన్ ఫీన్, ప్లయిడ్ క్రమి, వర్కర్స్ పార్టీ, యాంటీ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ పార్టీతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు. కాగా, ఈ ఎన్నికల్లో భారత సంతతి అభ్యర్థులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఇద్దరు తెలుగు వ్యక్తులు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అంతర్జాతీయ వక్త, రచయితగా పేరొందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఆయన నార్త్ బెడ్‌ఫోర్డ్÷ర్ స్థానం నుంచి పోటీ చేయగా.. ఊహించని ఫలితం ఎదురైంది. ఈ స్థానంలో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన రిచర్డ్ ఫుల్లర్ 19,981 ఓట్లతో విజయం సాధించారు. నాగరాజు 14,567 ఓట్లతో రెండో స్థానానికే పరిమితమయ్యారు. ఈయన స్వస్థలం తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా కోహెడ్ మండలంలోని శనిగరం. యూకేలోని ప్రఖ్యాత వర్శిటీ కాలేజ్ ఆఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పీజీ పూర్తి చేశారు. నాగరాజు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు బంధువు. అలాగే, మిగతా 2లో..

## ఘనంగా రామ్ విలాస్ పాశ్వాన్ జయంతి వేడుకలు

**తెలంగాణలో ఎడగనికి కృషి - రాష్ట్ర అధ్యక్షులు కొమ్మినేని వికాస్**

హైదరాబాద జులై 05 (ప్రజా మంటలు): లోక్ జనశక్తి పార్టీ వ్యవస్థాపకుడు, జాతీయ దళిత నాయకుడు రామ్ విలాస్ పాశ్వాన్ 78 వ జయంతిని లోక్ జనశక్తి (రామ్ విలాస్ )పార్టీ హైదరాబాద లోని తమ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దేశ రాజకీయాలలో ఎంతో ప్రభావయవంతమైన పాత్ర పోషించిన రామ్ విలాస్ పాశ్వాన్ అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధికి కృషిచేశాడాని నాయకులు తమ ప్రసంగంలో కొనియాడారు. పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ అహ్మద్ మునీర్ మాట్లాడుతూ, రామ్ విలాస్ పాశ్వాన్ కు వచ్చిన ఓట్ల రికార్డును ఇప్పటి వరకు ఎవరు బ్రేక్ చేయలేదని, కేంద్ర రైల్వే మంత్రిగా పాశ్వాన్ ఉన్నప్పుడు రైల్వేలో అనేక ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారాణి, ఆయన మన మధ్య లేకపోవడం భాదకరమనీ అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, ఎల్ జే పి ల పొత్తులో భాగంగా ఐదు లోక్ సభ స్థానాలు మిగతా 3లో..



మొదటి పేజీ తరువాయి

## బ్రిటన్ ఎన్నికల్లో రిషి సునాక్ ఓటమి

మరో తెలుగు సంతతి వ్యక్తి చంద్ర కన్నెగంటి సైతం కన్జర్వేటివ్ పార్టీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈయన స్టోక్ ఆన్ ట్రెంట్ సెంట్రల్ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఇక్కడ లేబర్ పార్టీకి చెందిన గారెత్ స్నెల్ విజయం సాధించగా.. చంద్ర 6,221 ఓట్లతో మూడో స్థానానికే పరిమితమయ్యారు. చంద్ర నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందినవారు. చదువు పూర్తయిన తర్వాత లండన్ వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. జనరల్ ప్రాక్టిషనర్‌గా సేవలందిస్తూనే రాజకీయాల వైపు అడుగులు వేశారు. స్టోక్ ఆన్ ట్రెంట్ నగరంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా, ఒకసారి మేయర్‌గా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. మరోవైపు, యూకే ఎన్నికల్లో ఓడిపోయిన రిషి సునాక్ ప్రధాని పదవికి రాజీనామా చేశారు. బంకింగ్‌హమ్ ప్యాలెస్‌లోని కింగ్ ఛా÷–ల్గ÷స్‌ని కలిసి తన రాజీనామాని సమర్పించారు. ప్రజల ఆగ్రహాన్ని అర్థం చేసుకున్నానని.. ఎన్నికల్లో పార్టీ ఓటమికి పూర్తిగా తానే బాధ్యత వహిస్తానని స్పష్టం చేశారు. దేశం కోసం తాను ఏమి చేయగలనో అన్నీ చేశానని.. ప్రజాతీర్పుని గౌరవించాల్సిన అవసరముందని అన్నారు.

**బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అద్భుత విజయం**

బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ అద్భుత విజయం సాధించింది. 14 సంవత్సరాల కన్జర్వేటీవ్ పార్టీ పాలన ముగిసింది. లేబర్ పార్టీ విజయంలో ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్ కీలక పాత్ర పోషించారు. 650 సీట్లు ఉన్న పార్లమెంట్‌లో లేబర్ పార్టీ ఇప్పటివరకు 412 స్థానాలను గెలుచుకుంది. రెండు శతాబ్దాల చరిత్రలో కన్సర్వేటీవ్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసింది. లేబర్ పార్టీ విజయంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. బ్రిటన్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించిన లేబర్ పార్టీ ప్రధాని అభ్యర్థి కీర్ స్టార్మర్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. అలాగే కన్జర్వేటీవ్ పార్టీ ఓటమికి సంబంధించి బ్రిటన్ మాజీ పీఎం రిషి సునాక్ నాయకత్వాన్ని కొనియాడారు. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో రిషి సునాక్ కీలక పాత్ర పోషించారని మోదీ పేర్కొన్నారు. కీర్ స్టార్మర్ అద్భుతమైన విజయం సాధించారని.. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి నిర్మాణాత్మక సహకారం కోసం ఎదురుచూస్తున్నట్లు ప్రధాని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు. గత ప్రధాని రిషి సునాక్‌పై ప్రశంసల వర్షం కురిపించారు ప్రధాని మోదీ. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు రిషి సునాక్ క్రియాశీలక సహకారం అందించారని.. అతని నాయకత్వం అద్భుతమైనదని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు ప్రధాని మోదీ. బ్రిటన్ ఎన్నికల్లో ఓటమికి బాధ్యత వహిస్తున్నట్లు కన్జర్వేటీవ్ పార్టీ నేత రిషి సునాక్ చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన లేబర్ పార్టీకి అభినందనలు తెలిపారాయన. లేబర్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన కీర్ స్టార్మర్‌కు అభినందనలు తెలియజేశారు.

## ఆగస్టు 11న రెండు విడతల్లో నీట్ పీజీ పరీక్ష

### నీట్ పీజీ పరీక్ష షెడ్యూల్ విడుదల

పరీక్ష తేదీని మాత్రమే ప్రకటించింది ఎన్టీయే. అడ్మిట్ కార్డలకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయలేదు. పరీక్షకు 10 నుంచి 15 రోజుల ముందు అడ్మిట్ కార్డులు విడుదల చేసే అవకాశం ఉంది.

## త్వరలోనే జాబ్ క్యాలెండర్

చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామన్నారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోయి, నిరుద్యోగులు మరింత నష్టపోతారని సీఎం స్పష్టం చేశారు. నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ హర్షవర్ధన్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాల లక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించారు. గ్రూప్ 1 పరీక్షకు ఒక్కో పోస్టుకు 1: 50 నిష్పత్తి చొప్పున కాకుండా 1: 100 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేయాలనే డిమాండ్ పై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్ 1 పరీక్ష పేపర్ల లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న ఈ పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. పన్నెండేండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్ 1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్సీ పకడ్బందీగా నిర్వహించిందని చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్ లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్ కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని, అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని అధికారులు వివరించారు. నోటిఫికేషన్‌లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. గ్రూప్ 1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్‌లో ఉన్న బయో మెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించ లేదనే ఏకైక కారణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదాహరించారు.

## నిర్వాహకుల తప్పిదమే..

ఆయన తెలిపారు. ఈ విషాదాన్ని రాజకీయం చేయదలచుకోలేదని రాహుల్ గాంధీ అన్నారు. కాగా మృతుల కుటుంబాలకు మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది బాధాకరమైన సంఘటన. చాలా మంది మరణించారు. నేను ఈ విషయాన్ని రాజకీయ కోణం నుండి చెప్పదలచుకోలేదు, కానీ పరిపాలనలో లోపాలు ఉన్నాయి, ముఖ్యమైన విషయం ఏమిటంటే? వారు పేదవారు కాబట్టి గరిష్ట పరిహారం ఇవ్వాలి. నష్టపరిహారం విషయంలో జాప్యం జరిగితే ఎవరికీ ప్రయోజనం ఉండదని యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని కోరుతున్నాను వారు షాక్‌లో ఉన్నారు, నేను వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలనుకున్నానని రాహుల్ గాంధీ సమావేశం అనంతరం తెలిపారు.

**హాథ్రస్ ఘటనకు నిర్వాహకులదే తప్పు**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన 121 మందిని బలిగొంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం తన విచారణను వేగవంతం చేసింది. ఇప్పటివరకు 90 మంది వాంగ్మూలాలను నమోదు చేసినట్లు సిట్‌కు నేతృత్వం వహిస్తున్న ఏడీజీ అనుపమ్ కురుక్షేత్ర తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులదే తప్పిదమని ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు సూచిస్తున్నాయని పీటీఐ వార్తాసంస్థకు వెల్లడించారు. తొక్కిసలాట ఘటనపై రూపొందించిన ప్రాథమిక నివేదికను సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఇప్పటికే సమర్పించాం. హాథ్రస్ డీఎం ఆశీష్ కుమార్, ఎస్పీ నిపుణ్ అగర్వాల్, ఇతర అధికారుల స్టేట్‌మెంట్‌లను ఇందులో పొందుపర్చాం. కేసులో పూర్తిస్థాయి దర్యాప్తును ముమ్మరం చేశాం. ఇప్పటి వరకు సేకరించిన సాక్ష్యాధారాలు.. నిర్వాహకుల అపరాధాన్ని సూచిస్తున్నాయని ఏడీజీ తెలిపారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. భోలే బాబా ఆచూకీ లభించాల్సి ఉంది. కేసులో ఆయన్ని నిందితుడిగా చేర్చలేదని అలీగఢ్ ఐజీ శాలభ్ మాథుర్ గురువారం తెలిపారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాల ప్రకారం.. హాథ్రస్ జిల్లా సికంద్రరావ్ ప్రాంతం ఫుల్‌రయీ, ముగల్‌గఢీ గ్రామాల మధ్యలోని రహదారిని అనుకొని ఉన్న ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 80 వేల మంది భక్తులు హాజరవుతారని నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకున్నారు. అయితే 2.5 లక్షలకు పైగా ప్రజలు వచ్చినట్లు తేలింది. జనం కిక్కిరిసి ఊపిరాడని కారణంగానే మరణాలు సంభవించాయని శవపరీక్షల్లో తేలిందని ఎటాలోని జిల్లా ఆసుపత్రి వైద్యులు ఇప్పటికే వెల్లడించారు.

## కాళేశ్వరంపై బహిరంగ విచారణ

సంబంధించిన నీటిపారుదల శాఖ ఇంజనీర్లను కమిషన్ ఇప్పటికే విచారించింది. నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా విచారించారు. అందరినీ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. అఫిడవిట్ల దాఖలుకు గడువు కూడా ఇప్పటికే ముగిసింది. వచ్చిన అఫిడవిట్లు అన్నింటినీ పూర్తి స్థాయిలో విశ్లేషించిన తర్వాత తదుపరి ప్రక్రియ చేపట్టనున్నారు. వాటిలోని సమాచారం, వివరాల ఆధారంగా అవసరమైన వారికి నోటీసులు జారీ చేయనున్నారు. బహిరంగ విచారణకు కూడా కమిషన్ సిద్ధమవుతోంది. ఈ దఫాలో జస్టిస్ పీసీ ఘోష్ పది రోజుల పాటు ఇక్కడే ఉంటారని సమాచారం. పరిస్థితులను బట్టి కొన్ని పర్యటనలకు కూడా వెళ్లవచ్చని అంటున్నారు. తెలంగాణలో జులై 7, 8 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. జులై 7న ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. జులై 8న కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో కురుసే అవకాశం ఉంది. ఇతర జిల్లాల్లోనూ ఈదురుగాలులతోకూడిన ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. రాష్ట్రంలో బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు నమోదయ్యాయి.

## కవిత మళ్లీ నిరాశే..

**– సీబీఐ కేసులో 18 వరకు జుడీషియల్ కస్టడీ పొడిగింపు**

జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు. కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్ట్‌ను అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది. దీంతో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే కవిత మరోసారి అరెస్టయినట్టయింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ అరెస్ట్ నేపథ్యంలో కవిత చాలా కాలంగా జైలులోనే ఉన్నారు. బెయిల్ కోసం ఆమె చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ట్రయల్ కోర్టు పొడిగించింది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జులై 18 వరకు పొడిగించింది. సిబిఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ శుక్రవారంతో ముగిసింది. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో కవితను సిబిఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. అంతకుముందే, ఈడి ఆమెను అరెస్ట్ చేసింది. తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించిన సిబిఐ, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈడితో పాటు సిబిఐ కేసులలో కవిత చాలాకాలంగా జైల్లో ఉన్నారు. ఆమె బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ కోర్టులో తిరస్కరణ ఎదురవుతోంది. కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గరవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్రియాశీలక నాయకురాలైన కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు. మరో ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమైనట్టు తెలుస్తోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో విషాదం..

### విషవాయువు పీల్చి ఐదుగురు మృతి

అతను స్పృహ తప్పి పడినట్లు కనిపించడంతో సమీపంలో ఉన్న పటేల్ కుటుంబానికి చెప్పారు. బావిలో స్పృహ తప్పి పడిన జైస్వాల్‌ను కాపాడేందుకు పటేల్ కుటుంబంలో మరో ముగ్గురు బావిలోకి దిగారు. కొంత సమయం తర్వాత ఈ ముగ్గురిని కూడా ఎంత పిలిచినా పలకకపోవడంతో ఇద్దరి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు.



వెంటనే రక్షించే ప్రయత్నంలో చంద్ర కూడా స్పృహ తప్పి పడిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బిలాస్‌పూర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజీవ్ శుక్లా తెలిపిన వివరాల ప్రకారం.. బావిలోపల విషవాయువు ఉందని, ఆ గాలి పీల్చడంతో ఊపిరిఆడక ఐదుగురు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించాడు. వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు ఆ బావి నుంచి ఐదుగురు మృతదేహాలను బయటకు తీశారు. మృతులు రామచంద్ర జైస్వాల్, రమేష్ పటేల్, రాజేంద్ర పటేల్, జితేంద్ర పటేల్, టికేశ్వర్ చంద్రగా గుర్తించారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# నేడు 2 రాష్ట్రాల సీఎంల భేటి

అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరువురి నేతల మధ్య ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజన సహా, ఇతర అంశాలు సైతం చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం ఇరు రాష్ట్రాల అధికారులు చర్చల ప్రాతిపదికకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేశారు. ప్రధానంగా విద్యుత్ సంస్థలకు సంబంధించి బకాయిలపైనే సమస్య అపరిష్కృతంగా ఉంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం చెబుతుండగా.. తెలంగాణనే తమకు రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ వాదిస్తోంది. కాగా, ఇరు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరిన క్రమంలో విభజన అంశాలు సహా ఇతర అపరిష్కృత సమస్యలపైనా చర్చకు ముందడుగు పడింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో ఈ ఏడాది మార్చిలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి సంబంధించిన సమస్య సైతం పరిష్కార మయ్యాయి. విభజన వివాదాలపై ఇప్పటివరకూ ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరిగాయి. అయితే, షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇక మిగిలిన 23 సంస్థల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరలేదు. అటు, 10వ షెడ్యూల్‌లోని 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్శిటీ, అంబేద్కర్ యూనివర్శిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి. ఈ అన్ని అంశాలపై శనివారం ముఖ్యమంత్రుల భేటీలో ఓ పరిష్కారం దొరకవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే, కృష్ణా జలాల పంపిణీ, కోర్టుల్లో ఉన్న పిటిషన్లు వెనక్కు తీసుకోవడం సహా.. భద్రాచలం మండలంలోని 5 గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వడం, తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన, ఉమ్మడి సంస్థల ఆస్తులు, అప్పుల పంపిణీలో నెలకొన్న ప్రతిష్టంభన ఇలాంటి అనేక విషయాలు ఓ కొలిక్కి వస్తాయని ఇరు రాష్ట్రాల నేతలు, అధికారులు భావిస్తున్నారు. అటు, చంద్రబాబుకు ఘన స్వాగతం పలికేందుకు టీటీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో భారీగా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. మరోవైపు.. హస్తిన పర్యటన ముగించి.. హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. ఇక, నేడు ప్రజా భవన్ వేదికగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు.. ఈ నెల ఆరో తేదీన భేటీ అవుదామనే ప్రతిపాదనను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు ఏపీ సీఎం.. దానికి అంగీకరించారు తెలంగాణ ముఖ్యమంత్రి.. అయితే, ఈ భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుంది అనేది ఆసక్తికరంగా మారింది.. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిలు ఏమున్నాయనే కోణంలో ఏపీ ప్రభుత్వం సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.. షెడ్యూల్ 9,10 పరిధిలోని సంస్థల విభజన.. ఆస్తుల పంపకాల వంటివి ఇంకా తేలాల్సి ఉంది. ఆర్టీసీ ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన వ్యవహారంగా ఉంది. అలాగే ట్రాన్సుకో, ఉన్నత విద్యా మండలి, పట్టాణభివృద్ధి శాఖ పరిధిలోని ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావాల్సి ఉంది. ఈ అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్టు సమాచారం.. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న క్రమంలో తెలంగాణ నుంచి రావాల్సిన నిధుల్లో కొంత మొత్తం వచ్చినా.. ఏపీకి కాస్తో కూస్తో ఆర్థిక ఊరట ఉంటుందనేది ప్రభుత్వ పెద్దల భావనగా ఉందట దీంతో పాటు.. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలు.. నదీ జలాల వాటాల గొడవలు.. డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి కూడా సీఎంల భేటీలో ప్రస్తావనకు తెచ్చేలా ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఇప్పటికీ కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ.. ఇక్కడి వారు అక్కడ అనే రీతిలో పని చేస్తున్నారు. ఏపీకి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలనే దానిపై క్లారిటీకి రావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఏపీ నుంచి తమను రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల కోరుతున్నారు. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్వోడీలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరుతోన్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. సీనియార్టీ కొల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని తెలంగాణ ఉద్యోగులు అంటున్నారు. విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగుల ఆవేదన చెందుతున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని రెండు రాష్ట్రాల సీఎంలను అభ్యర్థిస్తున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. ఈ విషయం మీద సీఎంల భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక అన్నింటికంటే ముఖ్యం.. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి అంశంలోనూ గొడవలు పడుతూ ఉంటే.. కేంద్రం జోక్యం అనివార్యమవుతుంది. దీంతో పరిస్థితి మరింత జటిలం కావడం తప్ప.. సమస్య సులువుగా పరిష్కారం కాదనేది ప్రభుత్వ పెద్దల ఆలోచన. దీంతో ముందుగా ఈజీగా సాల్వ్ అయ్యే పరిష్కారాలేంటో చూసుకుని.. వీలైనంత త్వరగా మెజార్టీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుందట.. అయితే, ఈ భేటీలో రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు.. ఇంకా ఎవరెవరు పాల్గొంటారు.. అజెండా ఏంటి అనేదానిపై మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## టీచర్ల బదిలీలు, పదోన్నతుల్లో జోక్యం చేసుకోలేం

**- విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యం : హైకోర్టు**

హైదరాబాద్ (ప్రజా మంటలు):

టీచర్ల బదిలీలు, పదోన్నతుల వివాదాల్లో స్టూడెంట్స్ ప్రయోజనాలే ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాల నుంచి టీచర్లను రంగారెడ్డికి బదిలీ చేయడం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధమని, ఈ జిల్లాలో పనిచేసే తాము నష్టపోతున్నామంటూ రంగారెడ్డికి చెందిన 40 మందికిపైగా ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల వివాదాల్లో విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యమని తెలంగాణ హైకోర్టు తేల్చి చెప్పింది. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఇందులో వారి ప్రయోజనాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోరాదంది. పదోన్నతులు, బదిలీలు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఉంటాయని, మధ్యలో చేపట్టినట్లయితే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంది. విద్యాసంవత్సరం ప్రారంభంలో ఉన్నందున ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో జోక్యం చేసుకోలేమంటూ తేల్చి చెప్పింది. బదిలీలో భాగంగా ఇతర జిల్లాల నుంచి ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను రంగారెడ్డికి బదిలీ చేయడం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధమని, దీనివల్ల ఈ జిల్లాలో పనిచేసే తాము నష్టపోతున్నామంటూ రంగారెడ్డికి చెందిన సుమారు 40 మందికిపైగా ఉపాధ్యాయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి మొదట బదిలీలు, పదోన్నతులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం జులై 2న మధ్యంతర ఉత్తర్వులను సవరిస్తూ పదోన్నతులు, బదిలీలు కొనసాగించవచ్చని, అయితే 40 పోస్టులను పిటిషనర్ల నిమిత్తం రిజర్వు చేయాలని ఆదేశించారు. దీన్ని సవాలు చేస్తూ రంగారెడ్డికి చెందిన ఉపాధ్యాయులు అప్పీల్ దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ ఆలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు డి.బాలకిషన్?రావు. పీవీ కృష్ణయ్యలు వాదనలు వినిపిస్తూ పదోన్నతులు, బదిలీలను తాము వ్యతిరేకించడంలేదని, సీనియారిటీ జాబితా లేకుండా చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా తమ కంటే జూనియర్లు ఇక్కడికి రావడంతో తమ పదోన్నతి అవకాశాలు దెబ్బతింటున్నాయన్నారు. ప్రతివాదుల తరఫు న్యాయవాది ఎం.రాంగోపాల్ రావు, ప్రభుత్వ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ ఇతర జిల్లాల నుంచి రంగారెడ్డి జిల్లాకు వచ్చినవారందరూ జూనియర్లేనని తెలిపారు. వీరి వల్ల ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. వాదనలను విన్న ధర్మాసనం విద్యార్థులు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బదిలీలు, పదోన్నతుల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. కోర్టును ఆశ్రయించినవారికి 40 పోస్టులు ఖాళీగా ఉంచాలని సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారని, ఉత్తర్వులు పిటిషనర్లకు అనుకూలంగా వచ్చినట్లయితే ఆ పోస్టులను వారికి కేటాయింపు జరుగుతుందని పేర్కొంది. అందువల్ల ప్రస్తుతం కొనసాగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో ఎలాంటి నష్టం వాటిల్లదని, సింగిల్ జడ్జి ఉత్తర్వులను సమర్థిస్తూ అప్పీళ్లను కొట్టివేశారు.

# దొంగ బావి..

అవంతి రాజ్యంలో సిరిపురం అనే ఊరిలో రంగనాధం అనే ధనవంతుడు ఉన్నాడు. తనకు ఉన్నంతలో పేదవారికి వడ్డీలేని రుణాలను ఇచ్చి అవసరాలకు ఆదుకునేవాడు. అదేగ్రామంలో శివయ్య రైతు ఉంటూ , దైవదర్శనానికి , ఏదైనా పని పైన కుటుంబ సభ్యులతో ఊరు దాటి వెళ్ళేముందు తనవద్దనున్న ధనం, నగలు మూటకట్టి రంగనాధాం వద్ద భద్రపరచమని పలుమార్లు ఇచ్చి తీసుకు వెళుతుండేవాడు.

ఎప్పటిలా ఒకరోజు చేతిలోని మూటతో రంగనాధం ఇంటికి వచ్చిన శివయ్య " అయ్యా రంగనాధం గారు నేను కుటుంబ సభ్యులతో దైవదర్శనానికి పొరుగు ఊరు వెళుతున్నా తిరిగి రావడానికి వారంరోజులు పడుతుంది. ఊళ్ళో దొంగల భయం ఉంది కనుక నాఈ నగదు ,నగలు తమరివద్ద దాచి వెళదామని వచ్చాను "అని తన చేతిలోని మూట రంగనాధానికి అందిస్తు, "మూట ఒక్కసారి విప్పి చూడండి " అన్నాడు శివయ్య. " అవసరంలేదు ఇలా పలుమార్లు నువ్వు నావద్ద దాచుకుని వెళ్ళావు ఏనాడైనా అలా చూసానా ?

నువ్వు ఇచ్చిన మూటకు నీపేరున చీటి రాసి దానికి తగిలిస్తాను " అని శివయ్య చేతిలో మూట తీసుకున్నాడు రంగనాధం. నమస్కరించి వెళ్ళాడు శివయ్య.

వారం తరువాత వచ్చిన శివయ్య ,రంగనాధం వద్ద ఉన్న మూటను తీసుకుని విప్పిచూస్తూ " మోసం,దగా ,తమరు పెద్దమనిషి అని నమ్మి ధనం ,నగలు దాయమని ఇస్తే ధనం ఉంచి నగలు మాయంచేస్తారా ? " అని అరుచుకుంటూ, వెళ్ళి రాజు గారికి ఫిర్యాదు చేసాడు శివయ్య.



మరుదినం రాజుగారి సభలో రంగనాధం ,శివయ్యలు ప్రవేశ పెట్టారు రాజభటులు. శివయ్య ఆరోపణ విన్న మంత్రి సుబుద్ధి " రంగనాధం గారు ఈ ఆరోపణపైన తమరి సమాధానం ఏమిటి? " అన్నాడు. " ప్రభూ ధనవంతుడైన నేను దొంగతనం చేయవలసిన అవసరం ఏముంది ? మా ఇరువురి గురించి మాఊరిలో తమరు విచారించి, తీర్పు ఇవ్వమని వేడుకుంటున్నాను "అన్నాడు. నలుగురు భటులను పిలిచి వారి చెవి వద్ద గుసగుసలాడి, వారిని పంపించిన మంత్రి "మీ ఇరువురు మా రాజభటుల కావలిలో సాయంత్రం వరకు ఇక్కడే మీకు భోజన, విశ్రాంతి కల్పిస్తాను వెళ్ళండి "అన్నాడు మంత్రి సుబుద్ధి. భటులతో రంగనాధం,శివయ్యలు వెళ్ళారు.

సాయంత్రం రాజ సభలో రంగనాధం,శివయ్యలు ప్రవేశపెట్టారు భటులు .

తన చేతిలోని నగల మూటను ,శివయ్యకు చూపిస్తు " ఈనగల మూట ఎవరిది ? నువ్వు పోయినవి అని చెప్పిన నగలు అన్ని ఇందులో ఉన్నాయి. ఈమూట నీఇంటి భోషాణంలో దాయబడి ఉంది . అన్నాడు మంత్రి సుబుద్ధి. మౌనంగా తలవంచుకునిలబడ్డాడు శివయ్య.

"రంగనాధం ఇంట్లో ఎందరో దాచుకున్న ధనం, నగల మూటలు ఉన్నాయి. అతను నమ్మకమైనవాడు అనడానికి ఇది ఒక నిదర్శనం. పైగా అతనికి దొంబుద్ధి ఉంటే నగలు మాత్రం దొంగిలించి, ధనం నీకు తిరిగి ఇవ్వడు. ప్రభు ఉత్తముడైన రంగనాధాన్ని ఇలా అవమాన పరిచినందుకు శివయ్యకు తగిన శిక్ష విధించండి "అన్నాడు మంత్రి సుబుద్ధి.

" శివయ్య చేసిన తప్పుడు ఆరోపణకు తగిన శిక్షగా వారి గ్రామంలో మంచినీటి బావి నీ తొవ్విస్తూ, దానికి అవసరమైన ధనాన్నీ అంతా శివయ్య భరించాలని ఆదేశిస్తున్నాం "అన్నాడు రాజుగారు. అలా సిరిపురంలో ఏర్పడిన బావి దొంగ ఆరోపణకు శిక్షగా తొవ్వించ బడినందున ఆగ్రామ ప్రజలందరూ దాన్ని దొంగ బావి అని పిలవసాగారు.

**బెల్లంకొండ నాగేశ్వరరావు.**
**చెన్నయ్. 9884429899**




# మేడిగడ్డకు వరద..

## - తాత్కాలిక పనులకు అంతరాయం

ప్రధానంగా దెబ్బతిన్న 20వ పియర్, ఆ ప్రదేశం కింది భాగంలో ఇసుక, మట్టి, గ్రౌటింగ్ కొంత మేర కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. వరద ప్రవాహం మరింత పెరిగితే వచ్చే సమస్యలను అధిగ మించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటు న్నారు. రింగ్ బండ్ తొలిగింపు పనులను వేగవంతం చేశారు. దిగువ ప్రాంతంలో పనుల కోసం వేసిన మట్టి రహదారులను తొలిగించి, నది ప్రవాహం సాఫీగా సాగేలా యంత్రాలతో చదును చేస్తున్నారు. పలుమార్లు బ్యారేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఇంజినీరింగ్ అధికారులు ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీకి ఎగువ నుంచి 16 వేల 650 క్యూసెక్కుల ప్రవాహం నమోదైంది.

# ఘనంగా రామ్ విలాస్ పాశ్వాన్ జయంతి వేడుకలు

పార్టీకి కేటాయిస్తే, ఐదు స్థానాల్లో గెలిచి, ప్రస్తుత జాతీయ అధ్యక్షులు చిరాగ పాశ్వాన్ తండ్రికి తగ్గ కొడుకు అని నిరూపించుకొన్నాడాని ప్రశంసించారు. .రాష్ట్ర అధ్యక్షులు కొమ్మినేని వికాస్ మాట్లాడుతూ, అంబేద్కర్ అలలోచనాలతో, సామ్యవాది రామ్ మనోహర్ లోహియా శిష్యరికంలో సర్వజానా హితన్ని కోరిన రామ్ విలాస్ పాశ్వాన్ అన్నీ వర్గాలను కలుపుకొని వెళ్లదానికే నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. తెలంగాణ లో పార్టీ నీ బలోపేతం చేస్తామనీ, ఆయన సేవలను ప్రజలు ఎన్నటికీ మారిచిపోరాని, ఆయన నమ్మిన సిద్దాంతల మేర పని చేస్తూ, వారిని ఈతరానికి పరిచయం చేయడానికే, 78వ జన్మదినం జరుపుకుంటున్నామనీ అన్నారు. రామ్ విలాస్ పాశ్వాన్ మూడు దశాబ్దాలు క్రియ శిలా రాజకీయాల్లో ఉన్నా, ఒక దళిత నాయకుడిగా నే కాకుండా యావత్ ప్రజా సేవ చేయాలనే తపించే నాయకుడని, అతని కొడుకు చిరాగ్ పాశ్వాన్ లోక్ జన శక్తి పార్టీ లక్ష్య సాధనలో, అన్ని వర్గాల ప్రజల కోసం పని చేస్తున్న యువ నాయకూడాని అన్నారు. తెలంగాణ లో కూడా అన్నీ వర్గాల మహిళలు, యువకులతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని నిరూపించుకోవడానికి, తెలంగాణ లో ఒక శక్తివంతమైన పార్టీ గా నిలపడానికి, ఇప్పటి నుండే క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని, సమాజ సేవ కోసం పరితపించే ప్రతి ఒక్కరు పార్టీలో చేరి.. ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీని ముందుకు తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తామని వికాస్ తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కట్ట శ్రీనివాస్, యాదగిరి, మల్లేశం, ఈద భాస్కర్, మహిళా నాయకురాళ్ళు దుర్గా, పారతి, రజనీ, తడితయాఉలు పాల్గొన్నారు. అనంతరం అన్నీ వర్గాల వారితో కలిసి సహ పంక్తి భోజనం చేశారు.



# పదవులతో సంబంధం లేకుండా ప్రజాసేవకు పునరంకితం

## -ఐదేళ్ల పాలన కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..

## -జగిత్యాల జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల జులై 05 (ప్రజా మంటలు) :

పదవులు ఉన్న లేకున్నా అంతకు మించిన రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు పునరంకితం అవుతామనని జగిత్యాల జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జెడ్పి క్యాంప్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సభ్యులతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దావ వసంతసురేష్ మాట్లాడుతూ, ప్రజలకు పాలన చేరువ చెయ్యాలనే తలంపుతోనే రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు.ఇందులో భాగంగానే నూతన జగిత్యాల జిల్లాకు జెడ్పి తొలి చైర్ పర్సన్ గా తనకి అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.తనకు రాజకీయ జీవితం అందించిన జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల ప్రజలు, జగిత్యాల జిల్లా ప్రజనీకానికి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్,అన్ని విధాలుగా అండగా ఉండి ఆశీర్వదించిన కవితక్క,కేటీఆర్ తో పాటు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు ,మాజీ ఎంపీ వినోద్ కుమార్ కి,జిల్లాలోని శాసనసభ్యులు,బీఆరెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తమ ఐదేళ్ల పదవి కాలంలో తోడ్పాటును అందించిన జిల్లా పరిషత్ సభ్యులు,అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా,జిల్లా పరిషత్ సిబ్బందికి సైతం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్ల తెలంగాణ పాలనలో




సబ్బండా వర్గాలకు సుముచిత న్యాయం జరిగిందని,అభివృద్ధి,సంక్షేమ ఎజెండాతో సర్వతోముఖాభివృద్దిగా తెలంగాణా రాష్ట్రం అభివృద్ధి సాధించి దేశానికి రోల్ మోడల్ గా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం తలపెట్టిన ప్రజహిత కార్యక్రమాలను ముందుకు నడిపిస్తు ఇచ్చిన హామీలు అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తామన్నారు. అట్లాగే ప్రజలకు సైతం నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామన్నారు.

ఐదేళ్ల పాలన విజయవంతంగా పూర్తి అయ్యేలా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా తోడ్పాటును అందించిన శ్రేయోభిలాషులకు సబ్బండ వర్గాల వారందరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీలు మహేష్,రామ్మోహన్ రావు,భారతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఘర్షణ

## బిల్డింగ్ వాచ్మెన్ దారుణ హత్య



సికింద్రాబాద్, జూలై 05 (ప్రజామంటలు) :

మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ వాచ్మెన్ దారుణ హత్యకు గురయ్యాడు..చిలకలగూడ ఇన్స్పెక్టర్ అనుదీప్ కథనం ప్రకారం..ఉప్పరిబస్తీలో నిర్మాణంలో ఉన్న భవనంలో వాచ్మెన్ గా పనిచేస్తున్న కుమ్మరి రామచంద్రయ్య (40) అదే భవనంలో రాళ్ళ పనిచేసే సలీమ్ తో కలసి రెండోఫ్లోర్ లో నిన్న రాత్రి 10 గంటలకు మద్యం సేవించారు. అయితే మద్యం మత్తులో పరస్పరం వాగ్వివాదానికి దిగారు. క్షణికావేశంలో సలీమ్ రామచంద్రయ్యను ఇనుప రాడ్ తో తలపై మోదగా, తీవ్ర రక్తస్రావమై రామచంద్రయ్య అక్కడికక్కడే చనిపోయాడు. నిందితుడి కోసం గాలిస్తున్నామని, భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ధర్మపురి ప్రాచ్య డిగ్రీ కళాశాలకు దేవాదాయ నిధులు

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మపురి జులై 05 (ప్రజా మంటలు) :



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర సాయం డిగ్రీ కళాశాల మనుగడకు వివిధ దేవస్థానాల నుండి ఏటా ప్రత్యేక నిధులు కేటాయింపుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులు సమావేశంలో విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రివర్యులు శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్, ఉన్నత విద్య అధికారుల చొరవతో కళాశాల కొనసాగింపు కు మార్గం సుగమం అయిందని తెలిపారు. దాదాపు 60 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కలశాలను గత పాలకుల అనలోచిత నిర్ణయాల వల్ల బోధన అధ్యాపకులు లేక మూతపడే స్థితికి చేరుకుందన్నారు. ఇందులో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఇప్పుడు పెద్ద పెద్ద హెూదాలో ఉన్నారని చెప్పారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత స్థానిక నాయకులు సదరు కళాశాలను తెరిపించాలని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, హయ్యర్ ఎడ్యుకేషన్ అధికారుల దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందన్నారు. కళాశాల భవన మరమత్తులు మరియు ఇతల అవసరాల నిమిత్తం నా %గూజణ్గూ% ఫండ్స్ నుండి 5 లక్షల రూపాయల ఇవ్వడం జరుగుతుంని, దానికి సంబందించి అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. 2009 నుండి వరకు ఓడినా గెలిచినా ప్రజల మధ్య ఉంటు ప్రజా సమస్యల పై పోరాటం చేయడం జరిగిందని, ఈ కలశాల మనుగడ గురించి చాలా భాధగా అనిపించిందన్నారు. ఇచ్చిన మాటను వందకు వందశాతం అమలు చేయడానికి నా శాయశక్తుల ప్రయత్నిస్తానన్నారు. ధర్మపురిలో ఒక డిగ్రీ కళాశాల, బస్ డిపో, ఐటీఐ కళాశాల, రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. దైవ క్షేత్రానికి సంబంధించిన నైట్ కాలేజీ మనుగడకు సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టర్ కు, హైయర్ ఎడ్యుకేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. పీసీసీ సభ్యులు దినేష్, నాయకులు జక్కు రవి, వేముల రాజేశ్, ప్రసాద్, కుంట సుధాకర్, చిలుముల లక్ష్మణ్, సుముఖ్ , మొగిలి,

# తెలంగాణ శాసనమండలి ఉనికికి ప్రమాదం

## మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలి - మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్

హైదారాబాద్ జులై 05 (ప్రజా మంటలు) :

తెలంగణ శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడిందని మాజీ ఎంపీ బోయిన్‌లపల్లి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శాసన మండలి పూర్తిగా రద్దు అయ్యే ప్రమాదం ఉంది అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 పకారం శాసన మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలని, అంత కంటే తక్కువ ఉండకూడదన్నారు. శాసనసభ సీట్లలో మూడో వంతు కౌన్సిల్ సభ్యులు ఉండాలన్నారు. కేంద్రం ప్రభుత్వం గత టర్మ్‌లో చేసిన రాజ్యాంగ సవరణతో ప్రస్తుతం శాసన మండలి ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేను తొలగించిందని, దీంతో తెలంగాణ అసెంబ్లీలో శాసనసభ్యుల సంఖ్య 119కి తగ్గిందన్నారు. గత అసెంబ్లీ టర్మ్ ముగిసే వరకు ఆంగ్లో ఇండియన్ పదవీ కాలం ఉందని, దీంతో గత అసెంబ్లీ సమయం ముగిసే వరకు ఎలాంటి ముప్పు రాలేదని వినోద్ కుమార్ తెలిపారు. కానీ కేంద్రం చేసిన రాజ్యాంగ సవరణ కొత్త అసెంబ్లీ నుంచి అమల్లోకి వచ్చిందని, ఇప్పుడు ఆంగ్లో ఇండియన్ సభ్యుడు అసెంబ్లీలో లేరని దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 119 మాత్రేనని, దాని ప్రకారం రాజ్యాంగ నిబంధనలు 1/3 కౌన్సిల్ సభ్యుల సంఖ్య 39కి పడిపోయిందన్నారు. రాజ్యాంగం ప్రకారం కనీసం 40 మంది సభ్యులు ఉండాలనే నిబంధన ఉల్లఘించినట్లుగా అవుతుందన్నారు. దీనిపై ఎవరైనా కోర్టు వెళితే వెంటనే మండలి రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. తెలంగాణ శాసన మండలి కొనసాగాలి అంటే అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలని, చంద్రబాబు పస్తుతం కేంద్రంలో కీలకంగా ఉన్నారని, శనివారం నాటి ఇద్దరు సీఎంలు కలిసి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. విభజన చట్టం 26 సెక్షన్ ప్రకారం తెలంగాణలో 153కు, ఏపీలో 225కు అసెంబ్లీ సీట్లను పెంచాల్సి ఉందన్నారు. గతంలో అసెంబ్లీ సీట్లను పూనర్విభజన చేయాలని కోరినా కేంద్రం స్పందించలేదని, కుంటి సాకులు చూపిందన్నారు. కానీ జమ్ము కశ్మీర్ లో అసెంబ్లీ సీట్లను పెంచుకున్నారని, కేంద్రానికి ఇష్టం ఉంటే సీట్లను పెంచుకుంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుతో మాట్లాడి విభజన చట్టంలో పేర్కొన్న విభజన చట్టంలో పేర్కొన్న విధంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే విధంగా చూసి తెలంగాణ మండలి కొనసాగే విధంగా చూడాలన్నారు. శాసనమండలి అవసరమమని, పార్లమెంట్‌లో బిల్లు వచ్చిననాడు తాను సుదీర్ఘంగా ప్రసంగించానని ఆయన గుర్తు చేశారు. శాసనమండలిని కొనసాగించడానికి ప్రయత్నం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచించారు.

# తులా రాజేందర్ కు డాక్టరేట్ పట్టా

హైదారాబాద్ జూలై 05 (ప్రజా మంటలు)



: ఉద్యమకారుడు రచయిత తులా రాజేందర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి 'పీహెచ్డీ ' పట్టా సాధించారు.

తులా రాజేందర్ కుమార్ 'లోయర్ మానేరు డ్యాం ముంపు గ్రామాల ప్రజల పునరావాసం –సామాజిక ఆర్థిక పర్యవసానాలు' అనే అంశంపై పరిశోధన చేశారు. కరీంనగర్ పక్కన గల ఎల్ ఎం డి కింద కోల్పోయిన 18 గ్రామాల ప్రజలు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకుని ప్రొఫెసర్ పి పద్మనాభరావు ఆధ్వర్యంలో వాళ్ళ జీవన పరిస్థితులను అధ్యయనం చేశారు. పిహెచ్డి పరీక్ష లో నెగ్గినందున ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను ప్రధానం చేస్తున్నట్టు సార్వత్రిక విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి శ్రీనివాస్ ప్రకటించారు.తుల రాజేందర్ గతంలో తెలుగు ఎకాడమీలో ఉన్నతాధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ తర్వాత న్యాయవాద విద్యను అభ్యసించి ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు. గతంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన తుల ఉమ కు రాజేందర్ సహచరుడు..

# చర్చలు ఎల్లవేళలా ఆహ్వానించదగ్గవే !

రౌతు చురుకుగా ఉంటే..గుర్రం దౌడు తీస్తుంది. లేకుంటే నింపాదిగా నడుస్తుందన్నది సామెత. ఏ రాష్ట్రమైనా అభివృద్ధిలో పరుగు తీయాలంటే సమర్థుడైన నాయకుడు ఉండాలి. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని పాలన సాగిస్తే...ప్రజల తప్పకుండా ఆదరిస్తారు. వారినే అందలం ఎక్కిస్తారు. ఈ ఒక్క సూత్రంతో పాలన సాగిస్తే అటు రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు ఇటు నాయకులు కూడా మంచి పేరు సంపాదించు కుంటారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా నేతలను దౌడు యించారు. రాష్ట్ర విభజన తరవాత ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాలు ఆగమయ్యాయి. గత పదేళ్లలో తెలంగాణను విధ్వంసం చేసిన ఘన చరిత్ర కెసిఆర్‌ది. ఎపిని గత ఐదేళ్లలో దివాళా తీయించిన ఘనుడు వైఎస్ జగన్. వీరిద్దరి కారణంగా ఉమ్మడి ఎపిలో లేని సమస్యలు, అప్పులు ఇరు తెలుగు రాష్ట్రాలకు అంటుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వల్ప అప్పుల్లో ఉంటే ఇప్పుడు రమారమి 20 లక్షల కోట్ల అప్పుల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. అంటే విబజన వల్ల మంచి జరిగిందా లేక చెడు జరిగిందా అన్నది ఆలోచన చేయాలి.

అప్పులు చేసిన రెండు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. ఇకపోతే విభజనకు శ్రీకారం చుట్టిన నాటి యూపిఎ సర్కార్ విభజన సమస్యలపై స్పష్టత లేకుండా కాగితం చింపినట్లు చింపి పారేసింది.ఎవరి ఆస్తులు వారికి పంపి పెద్దతరహా లో పంచాయితీ చెప్పకుండా వదిలేసింది. ఈ క్రమంలో చర్చలు జరపాలని ఇరు రాష్ట్రాల సిఎంలు ముందుకు రావడం, అందుకు శనివారం హైదరాబాద్వ ఏదిక కావడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. దీంతో పదేళ్లుగా నానుతన్న కొన్ని సమస్యలకయినా పరిష్కారం దక్కగలదు. ఇకపోతే విభజన వల్ల అటు జగన్ కుటుంబం, ఇటు కెసిఆర్ కుటుంబ, వారిని నమ్ముకున్న కొందరి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. అప్పులు మాత్రం ప్రజల నెత్తిన పడ్డాయి. బిజెపి కూడా గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా సమస్యలను పరిష్కరించలేదు. అందుకు చొరవకూడా చూపలేదు. బిజెపి సమర్థతకు ఇది నిదర్శనంగా చూడాలి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, కరీంనగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఆర్మీభూములను కొంత వదులుకుంటే ..రోడ్డు వేయడానికి కుదురుతుంది. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి వాళ్లు ఇలాంటి చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని అసమర్థ నేతలుగా నిరూపించుకున్నారు. ఇకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన,పదేళ్ల తర్వాత కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి గత ముఖ్య మంత్రులు ఏనాడూ చొరవచూపలేదు.

కెసిఆర్, జగన్ మీటింగ్‌లు పెట్టుకున్నా సమస్యలపై చర్చించలేదు. పరస్పరం స్వార్థ ప్రయోజనాలు, ఆస్తులు కాపాడుకునేలా చర్చ చేశారు తప్ప , విభజన సమస్యలపై ఏనాడూ దృష్టి సారించలేదు. ఈ తరుణంలో ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్తగ ఆసిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు తమ స్థాయిలో సమావేశం కావాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. చర్చలు మొదలయితే..ఎక్కడో ఒక దగ్గర దానికి పరిష్కారం దక్క గలదు. ఒక్కసారి సమావేశంలోనే సమస్యలన్నీ పరిష్కారం కావాలనో, అవుతాయనో అశించడం కూడా సరికాదు. ఇలాంటి సమావేశాల ద్వారా మున్ముందు కొన్ని సమస్యలయినా పరిష్కారం కాగలవు. ఉదాహరణ కు భద్రాచలంను అనుకుని ఉన్న ఐదు గ్రామాల సమస్య కొలిక్కి రావచ్చు. చర్చల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవడం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంసిద్ధత సిద్దంగా ఉండడంతో ఇరువురిలోనూ సమస్యల పరిష్కారానికి నిజాయితీ కనిపిస్తోంది. చంద్రబాబు సిఎం అయినప్పుడు కెసిఆర్ తెలంగాణలో సిఎంగా ఉండడంతో ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు కాదుకదా.. చంద్రబాబుపై కెసిఆర్‌కు ఓ రకమైన శతృత్వం ఉండేది. తాజాగా ఇరు ముఖ్యమంత్రుల మధ్య వ్యక్తిగత వైషమ్యాలు లేవు.

ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనే కాకుండా సోదరులైన ప్రజల మధ్య కూడా స్నేహ సంబంధాలు కొనసాగాలన్న ఆకాంక్ష కూడా ఉంది. కాబట్టి పట్టువిడుపులతో ఇద్దరూ ప్రయత్నిస్తే ఈ ఒక్క సమావేశం లోనే అన్ని సమస్యలు పరిష్కారం కాకున్నా, మున్ముందు దారి ఏర్పడగలదు. ఎంతటి జటిల సమస్యలనైనా చర్చల ద్వారా పరి ష్కారం చేసుకోవచ్చు. ఉమ్మడి సంస్థల విభజన, ఆస్తుల పంపకాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర అనేక అపరిష్కృత సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వాల స్థాయిలో ఉన్నవి మాత్రమే. వీటిని చర్చించి, పట్టువిడుపులతో సాగితే సమస్యలకు పరిష్కారం లభించగలదు. అలాగే అంతర్ రాష్ట్ర జల వివాదాలు కూడా చర్చించుకుంటే ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరుతాయి. గతంలో కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి ఇరువురూ పలుమార్లు సమావేశ మైనా జల జగడాల గురించి గాని, ఇతర అపరిష్కృత సమస్యలు గాని చర్చ చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశం కావడం ద్వారా కృష్ణా, గోదావరి జలాల పంపిణీని ఓ స్థాయికి తీసుకుని రాగలరు. గత పదేళ్లుగా కేసీఆర్ అమలు జరిపిన భావోద్వేగ విధానాల ఫలితంగా జరిగిన నష్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ చేపట్టిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పదేళ్లు గడచిపోయినా ఇంతవరకు బయటికి రాలేదు. తిరిగి మరో ట్రిబ్యునల్ ఏర్పడింది.

ఇది ఎంత కాలం తీసు కొంటుందో ఎవరూ చెప్పలేరు. అప్పటి వరకు అన్నదమ్ముల్లా ఉన్న తెలుగు మధ్య జలజగడాలు కొనసాగవలసిందేనా అన్నది ఆలోచిం చాలి. సమస్యలు పరిస్కారం కాకపోవడం వల్ల ఈ పదేళ్ల కాలంలో అటు దక్షిణ తెలంగాణ, ఇటు రాయలసీమ తీవ్రంగా నష్ట పోయాం ు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య లేకపోవడం వల్ల గోదావరి, కృష్ణా జలాలు సముద్రంలో వృధాగా కలిసి పోతున్నాయి. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకుని పరస్పరం ఇచ్చిపుచ్చు కునే ధోరణిలో సాగాలి. ఎవరు ఎక్కువ..ఎవరు తక్కువ అన్న చర్చ రాకుండా చూసుకోవాలి. మొత్తంగా ప్రజలకు మేలు జరగాలి. ఇరు రాష్ట్రాలు ఆర్థికంగా బలపడాలి. అప్పుడే విభజనకు అర్థం ఉంటుంది. ఇరు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడే అవకాశం వస్తుంది.

# భారత్ ఇంకా మూఢత్వం వైపే...!



ప్రపంచ దేశాలలో చెప్పుకోదగ్గ విశిష్ట గుర్తింపు ఉన్నది మన దేశానికి, బ్రిటిష్ వారు సుమారు రెండూ వందల ఏండ్ల పాలన చేసిన కూడా మన దేశ సంస్కృతి నీ మార్చలేక పోయారు, అదేవిధంగా భారత్ చాలా విశాలమైనది భిన్నత్వం లో ఏకత్వం కలది, విభిన్న సంస్కృతులు ఆచారాలు సంప్రదాయాలు పద్ధతులు పాటించే వాళ్ళు ఎక్కువగా ఉంటారు, పది కిలోమటర్ల ఒక కల్చర్ ఉంటుంది, అలాంటి విభిన్నమైన దేశం మనది, దానితో పాటే మూఢత్వం కూడా ఎక్కువగా మన దేశం లో ఉంటుంది, ప్రాచిన కాలం నుండి అదీ ఇంకా అలా వస్తూనే ఉంది, ప్రజలు ముడత్వమా నే ఎక్కువ నమ్ముతారు, దేశం ఇంత సైన్స్ రంగాన్ని అభివృద్ధి పరచిన కూడా, ఆధునిక యుగం లో బ్రతికున్న కూడా, ప్రపంచ దేశాలు రోజూ రోజూ ఆదునిక యుగం నుండి ఎక్కడికో వెళ్తుంటే మనం మాత్రమే ఇలా ముడత్వం మరియు కల్పితాలు, దేవుడు మిద నమ్మకం పెట్టుకొని జీవించడం జరుగుతుంది, దేశంలో కొందరు "బాబా " అనే అవతారం ఎత్తి, వృత్తిగా చేసికొని, నేనే దేవుడిని, నన్నూ కొలవండి, అంటూ ప్రగల్భాలు పలుకుతూ దేశాన్ని ఇంకా వెనక్కి నెట్టి వేస్తున్నారు దొంగ బాబా లు. మొన్న హత్రస్ ( ఉత్తరప్రదేశ్) లో జరిగిన సంఘటన మనం చూడాలి, సుమారు వందల ప్రాణాలు తొక్కిసలాట లో చనిపోయారు, అందులో ఎక్కువగా మహిళలే అన్నారు, బాబా పదాల మట్టి తీసుకోవడం కోసం వెళ్లిన ప్రజలు క్షణాలలో ప్రాణాలు గాల్లో కలిశాయి, ఇప్పుడు బోలె బాబా పరారి లో ఉన్నాడు, అతడు
ఒక మాజీ ఉద్యోగి నీ తెలుస్తుంది, 90 లలో ఉద్యోగం వదిలి బాబా అవతారం ఎత్తిన బోలె ఇప్పుడు వందల ప్రాణాలు పోవడానికి కారణం అయ్యాడు.

ప్రజల గుడ్డి నమ్మకం: రోజు బ్రతకాలంటే తినాలి, దానికి పండించు కోవాలి, దానికి దేవుడు వచ్చి పెట్టడు, దేవుడు అనే ఒక నమ్మకం, ఆధ్యాత్మికం, భవిష్యవాణి, జాతకం, ఇవన్నీ వాళ్ళు బ్రతకడానికి చేసుకున్న ఒక ఆస్త్రం అని చెప్పవచ్చు, మన దేశంలో లో ఇంకా ఆధునీకరణ చెందుతున్న కాలంలో కూడా దేవుడు దయ్యం, భూతం, బాబా లు, స్వామీజీలు అంటూ, దేశాన్ని వెనక్కి నెట్టివేస్తున్న చీడ పురుగులు అని నొక్కి వక్కాణించి చెప్పాలి, ఎందుకంటే మంచి మార్గం చెప్పే క్రమంలో దొంగ బాబాల పేరు మీద వెలసిన వాళ్ళని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి, ఇలాంటి వాళ్ళకి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వకూడదు.

అద్భుతాలు చేస్తారని: ముఖ్యంగా బాబాలు, స్వామిజీ లు, స్వయంగా దేవుడి నన్ను ఈ భూమిపై నడిపిస్తున్నాడు అని, నేనే దేవుడిని అని అద్భుతాలు చేస్తాం అని చెప్పుతారు, ఇది చూసి ప్రజలు తండోపతండాలుగా వస్తూ ఉంటారు, గతములో మనం చాలా బాబాలు చూశాం, ముందు ఒకటి వెనక ఒకటి, డేరా బాబా అనే అతను పెద్ద రేపిస్ట్ ప్రభుత్వం అతన్ని లీలలు చూసి జైల్లో వేసింది, పెద్ద మొత్తం లో అమ్మాయిల్ని ఇబ్బందులకు గురి చేసిన దొంగ బాబా, అదే విధంగా సో కాల్డ్ గా చెప్పుకునే. వాళ్ళు కూడా ఉన్నారు, వీళ్లంతా ఏదో అద్భుతాలు చేస్తారని నమ్మి మోస పోతున్నారు, కాబట్టి ప్రజలు మేల్కొవాలి, ఏలాంటి అద్భుతాలు జరగవు, అన్ని వాళ్ళు కల్పించుకునేవే.

పొలిటికల్ సపోర్ట్: ముఖ్యంగా ఇలాంటి బాబా లకు పొలిటికల్ సపోర్ట్ ఎక్కువగా ఉంటుంది, వాళ్ళకి పెద్ద మాస్ ఫాలోయింగా ఉండటం వల్ల వీళ్ళు వాళ్ళని వాళ్ళు వీళ్ళని కలుపుకొని వెళ్తుంటారు, చాలా సభలలో బాబాల దగ్గరికి రాజకీయ నాయకులు వెళ్ళడం విడ్డూరం, ఏదైనా జరిగితే వెంటనే పొలిటికల్ సపోర్ట్ ఉంటుంది అని, కొంత మేర లోపోయికారంగా ఆర్థిక లవా దేవులు కూడా జరగవచ్చు, కాబట్టి వీళ్ళు ఇంకా అభివృద్ధి చేనటానికి రాజకీయం ఒక బాగానే అని చెప్పుకోవచ్చు.

పన్ను రాయితీ: బాబా ఉండే ఆశ్రమాలకు, డోనేషనలకు, స్థలాలకు, ప్రభుత్వం ఎలాంటి పన్ను విధించడం చేయదు, వీళ్లకు పన్ను రాయితీ లు వర్తించడం జరుగుతుంది, ఎంతో మంది బాబా లుకు కొన్ని వందల ఎకరాల భూమి వాళ్ళ అధీనమ లో ఉంటుంది, ప్రజలు ఎక్కువ మొత్తం లో వీళ్లకు డబ్బులు ఇస్తూ ఉంటారు, వాటి ద్వారా విలాసవంతమైన జీవితాన్ని ఆనందంగా గడుపుతూ ఎంజాయి చేస్తుంటారు, వీళ్లకు పెద్ద సెక్యూరిటి గార్డ్స్ మరియు పక్కన అమ్మాయిలు, ఇంకా అడ్వాన్స్ అయితే రైఫిల్స్ కూడా ఉంటాయి, కాబట్టి ఇలాంటి బాబాలను నమ్మడం చేయకూడదు ముడా నమ్మకాలు వదిలి వేయాలి, ప్రజలు నమ్మకమే వీళ్లకు పెట్టుబడి ఇది వీళ్లకు కలిసి వచ్చే అవకాశం గా చెప్పవచ్చు,

ఇది ఏమయినప్పటికీ మనం భారత దేశం ఇంకా అభివృధి చెందుతున్న దేశాల్లో చేరాలంటే ఇంకా మనం ఇలాంటి నమ్మకాలను, వదిలి ఆధునిక సమాజంలో వైపు ప్రయాణం చేయాలి, దీనికి అంతటికీ కారణం నిరక్షరాస్యత, పేదరికం, అధిక సంతానం, అధిక నమ్మకాలు, అధిక ఆచారాలు సంప్రదాయాలు,ఎక్కువగా ఉండటం ఇవన్నీ కారణంగా చెప్పవచ్చు, కాబట్టి ప్రభుత్వం ఇలాంటి వారికి చెక్ పెట్టాలి అని కోరుకుందాం భావి భారతం ఇంకా అభివృద్ధి చెంది ప్రపంచం లో మూఢ నమ్మకాలు లేని దేశంగా అవతరించే విధంగా చూద్దాం...! జై హింద్ జై భారత్

– కిరణ్ ఫిషర్

సెల్: 9133661793

# వరదాయిని వారాహి దేవి

## ఆషాఢ శుద్ధ పాడ్యమి నుండి వారాహీ దేవి నవరాత్రులు



రామ కిష్టయ్య సంగన భట్ల

9440595494

ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాఢ శుద్ధ నవమి వరకు గల తిథుల రాత్రి సమయంలో వారాహీ అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. వారాహి దేవి అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి. ఈమెను సప్త మాతృకలలో ఒకామెగా, దశ మహావిద్యలలో ఒకామెగా కొలుస్తారు. బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి., ఇంద్రాణీ, చాముండి, వంటి సప్త మాతృకలలో వారాహి ఒకరు. వారాహి దేవి వరాహ ముఖం అనగా పంది ముఖం కలిగి, చక్రం, కత్తి ధరించి భక్తులకు దర్శనమిస్తోంది. లలితా సహస్ర నామాలలో వారాహి దేవి నామం ఉండటం కనిపిస్తుంది. వారాహి దేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు పూజిస్తారు. పూర్వం హిరాణ్యాక్షుడు అనే రాక్షసుని సంహరించి, భులోకాన్ని ఉద్ధరించిన విష్ణువు అవతారమే వరాహమూర్తి. ఆ వరాహమూర్తికి ఉన్న స్త్రీతత్వమే వారాహి అంటారు. వారాహీ అమ్మవారు అంటే భూదేవి. వరాహుని స్త్రీతత్వమే వారాహి. శ్రీ వరాహస్వామి వారి స్త్రీతత్వముగా వారాహీ తల్లిగా మన పురాణాలు పేర్కొన్నాయి. మన ధర్మ సాహిత్య గ్రంథాల్లో శ్రీ వరాహస్వామికి తల్లి గా ప్రకటితమవుతుంది.

దేవీ భాగవతం, మార్కండేయ పురాణం, వరాహ పురాణం వంటి పురాణాలలో ఈమె ప్రసక్తి కనిపిస్తుంది. ఆయా పురాణాలలో అంధకాసురుడు, రక్తబీజుడు, శుంభ నిశుంభులు వంటి రాక్షసులను సంహరించడంలో ఆమె పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. లలితాదేవికి సైన్యాధిపతిగా వారాహిదేవిని వర్ణిస్తారు. అందుకే ఈమె ప్రస్తావన లలితా సహస్ర నామంలో కూడా కనిపిస్తుంది. వారాహి రూపం దాదాపుగా వరాహమూర్తినే పోలి ఉంటుంది. ఈమె శరీరఛాయను నల్లని మేఘ వర్ణంలో ఉన్నట్లు పేర్కొంటారు. సాధారణంగా ఈ తల్లి వరాహ ముఖంతో, ఎనిమిది చేతులతో కనిపిస్తుంది. అభయవరద హస్తాలత శంఖము, పాశము, హలము వంటి ఆయుధాలతో దర్శనమిస్తుంది.

నామ స్తోత్రంలో వారాహీ ధరణీ ధ్రువా అని కనిపిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈమె ఆలయాలు ఉన్నప్పటికీ చౌరాసి (ఒడిశా), వారణాసి, మైలాపూర్ (చెన్నై)లో ఉన్న ఈమె ఆలయాలకు ప్రాధాన్యత ఎక్కువ. వారాహి అమ్మవారు వారణాసికి గ్రామ దేవత. అంటే



వారణాసిని ఎల్లప్పుడూ రక్షిస్తూ ఉండే దేవత. ఈమెకు వారణాసిలో ఒక విచిత్రమైన దేవాలయం ఉంది.

ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాఢ శుద్ధ నవమి వరకు గల తిథుల రాత్రి సమయంలో వారాహీ అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. ఆషాఢ శుద్ధ పాడ్యమి నుండీ వారాహీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. అమ్మవారిని చిత్రాన్ని పరిశీలిస్తే, హలము (నాగలి), ముసలము (రోకలి) ధరించి కనిపిస్తుంది. నాగలిని భూమిని దున్నడానికి ఉపయోగిస్తే, రోకలిని ధాన్యం దంచడానికి వాడతారు. నుంచి పురాణాల ప్రకారం సస్య శామలం కావడానికి భూమాత రూపమైన వారాహీ దేవతను పూజించడం ఆనవాయితీగా ఉంది. అమ్మవారిని పూజిస్తే అన్ని కోరికలను నెరవేర్చు తుంది. భూతగాదాలను నివారిస్తుంది, పరిష్కరిస్తుంది. దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ చల్లగా ఉండాలని, ధర్మం వైపు మనం నడవాలని... అమ్మ మహా వారాహినిని పూజించడం సత్సాంప్రదాయం. ఈ సారి వారాహీ నవరాత్రులు.. ఆషాడ మాస ప్రారంభం నుండి అనగా... జులై 6 శనివారం 2024న ప్రారంభమై జులై 15 సోమవారం 2024న ముగుస్తాయి.

# త్వరలో విద్యుత్ బిల్లులపై క్యూఆర్ కోడ్

## వచ్చే నెల నుండి ందుబాటులోకి వచ్చే అవకాశం

న్యూఢిల్లీ (ప్రజామంటలు):

ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉటంకిస్తూ జూలై 1న తమ వినియోగదారులను విద్యుత్తు అధికారిక వెబ్‌సైట్ , మొబైల్ యాప్ ద్వారా నెలవారీ విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరిన తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ( టిజిఎస్‌పిడిసిఎల్ ) విద్యుత్ బిల్లులపై చెల్లింపులు చేయడానికి క్యూఆర్ కోడ్‌ను ముద్రించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సమాచారం ప్రకారం, కోడ్‌తో కూడిన బిల్లులు వచ్చే నెల నుండి వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా %ు=% కోడ్‌ను




స్కాన్ చేయడం ద్వారా వారి బిల్లులను చెల్లించవచ్చు. కొత్త నిబంధనల వల్ల బిల్లుల వసూళ్లపై ఇప్పట్లో ప్రభావం పడలేదని డిస్కమ్ అధికారులు పేర్కొంటున్నారు . శుక్రవారం ఉదయం 10 గంటల వరకు దాదాపు 1.20 లక్షల మంది వినియోగదారులు బిల్లులు చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

# కవిత్వం

## పాలిట్రిక్స్

బాబా ధూళికి
భక్తులు బలి,
ఆద్యాతికంలో
అపశృతులు !

మూఢ నమ్మకాలకు
జై కొట్టే ప్రభుత్వాలు,
శాస్త్రీయ దృక్పథం
మరచిన నాయకులు!

-న్యాలకంటి నారాయణ
9346200066

## ఎందుకో?

దేవుడు పేరుతో బాబాలు,
మంత్రాలకు
చింతకాయలు రాలవని తెలిసీ,
మూఢనమ్మకాలతోజి
వారి వెంట పరిగెత్తే భక్తులు.
ఏమిటో! ఈ జనాలు.

పూటకొకరుగా పుట్టగొడుగుల్లా
పుట్టుకొస్తున్నజి
ఈ బురిడీ బాబాలు,
మాయమాటలు చెపుతూ,
భక్తుల నమ్మకాలే పెట్టుబడిగా
అమాయకులైన వారిని
సర్వం దోచుకుంటున్నా,
వారి చేతిలో
ఎన్నిసార్లు మోసపోయినా,
భక్తి ముసుగులో అఘాయిత్యాలకు
ఆక్రమణలకు తెగబడుతూ,
చివరికి ప్రాణహానికి కూడా
వెనుకాడని,
ఈ నయ వంచకుల ఘాతుకాలు
చర్విత‌చరణమైనా,
ఎందుకో బుద్ధిరాదు ఈ జనాలకు.

- వేమూరి శ్రీనివాస్
తాడేపల్లిగూడెం,
9912128967

## పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య



మహాదేవపూర్ జులై 05 (ప్రజా మంటలు) :
గ్రామానికి చెందిన సుంకరి.లక్ష్మీనారాయణ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అదేవిధంగా కుటుంబ కలహాలు రావడం వలన ఇవన్నీ మనసులో పెట్టుకొని సుంకరి.లక్ష్మీనారాయణ ఆరోగ్యం సహకరించకపోవడంతో, జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయాన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి చనిపోయినాడు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా ఎల్ సాయిబాబా



గొల్లపల్లి జులై 05 (ప్రజా మంటలు) :
ఎంపీటీసీ, ఎంపీపీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా కలెక్టర్ మండల పరిషత్ లకి ప్రత్యేక అధికారులను నియమించారు ఈ మేరకు గొల్లపల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డిబిసిడిఓ జగిత్యాల ఎల్ సాయిబాబా ను నియమించారు దీంతో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గురువారం మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు ఇప్పటికీ గొల్లపెల్లి మండల ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు వారికి మండల పరిషత్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

### కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చే స్నూకర్ పాయింట్ ప్రారంభం



జమ్మికుంట జులై 05 (ప్రజా మంటలు) :
జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నూకర్ పాయింట్ ను ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలకే పరిమితమైనటువంటి స్నూకర్ పాయింట్ గేమ్ గ్రామీణ ప్రాంతాలలో సైతం ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చాలామంది యువకులు ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొనగంటి మల్లయ్య, సుంకరి రమేష్, మొలుగూరి సదానందం, రాజేశ్వరరావు, సతీష్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ బొంగోని వీరన్న, సలీం, పర్లపల్లి నాగరాజు, పోతిరెడ్డి మల్లయ్య, దొడ్డే సదానందం, తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలి

### పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పగించాలి

### ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్



జగిత్యాల జులై 05 (ప్రజా మంటలు) :
నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ చేసిన దోషులకు శిక్ష పడాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని మాజీమంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
బీహార్ లో ఒకే తరగతి గదిలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720/720 మార్కులు రావడంతో పేపర్ లీకేజ్ పై అనుమానాలు తలెత్తాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే సిబిఐతో లీకేజీ వ్యవహారం అప్పగించవద్దన్నారు. పారదర్శకంగా పరీక్ష నిర్వహణ కోసం ఓ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ స్థాయిలో ఇప్పుడు నిర్వహిస్తున్నవైద్య, విద్యా పరీక్షల నిర్వహణ బాధ్యతలు రాష్ట్రాలకు అప్పగించాలని జీవన్ రెడ్డి సూచించారు.
ప్రశ్నపత్రాలు టైం కి ఇవ్వక పోవటం తో గ్రేస్ మార్కులు ఇచ్చారని మండిపడ్డారు. గ్రేస్ మార్కులతో మెరుగైన ర్యాంకులు రావడంతో వాస్తవంగా వచ్చిన ర్యాంక్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని చెబుతూ, యువతలో అభద్రతా చోటు చేసుకుందని పేర్కొన్నారు. దోషులు శిక్షించబడాలంటే సుప్రీం కోర్టు లో విచారణ కొనసాగాలన్నారు.
నీట్ పేపర్ లీకేజీ తో కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం బయటపడిందని ఆరోపించారు.
నిట్ పేపర్ లికేజీని నిరసిస్తూ దేశవ్యాప్తంగా గురువారం విద్యార్థులు బంధు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఆ వ్యవహారం నుండి ప్రజల దృష్టిని మరల్చడానికే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ హిందువాదాన్ని కించపరిచేలా మాట్లాడదని దిష్టి బొమ్మను బీజేపీ దగ్ధం చేశారని దుయ్యబట్టారు.
సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,కొత్త మోహన్, బండ శంకర్, గుంటి జగదీశ్వర్, దుర్గయ్య, రాధకిషన్ రావు, బొల్లి శేఖర్, నేహల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మండల అధ్యక్షునిగా నేమూరి యేసు రత్నం ..



ఇబ్రహీంపట్నం జూలై 05 (ప్రజా మంటలు) :
ఇబ్రహీంపట్నం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షులుగా డబ్బా గ్రామానికి చెందిన నేమూరి యేసు రత్నం , ఉపాధ్యక్షులుగా వర్ష కొండ గ్రామానికి చెందిన బబ్బిలి అక్షయ్,కార్యదర్శిగా సతక్క పల్లి గ్రామానికి చెందిన మగ్రిపల్లి మురళి, క్యాషియర్ గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బండారి రాఘవేంద్ర లను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ధర్మసాగర్ ఫంక్షన్ హాల్లో ఫోటోగ్రాఫర్ల సమావేశం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మండలం ఫోటోగ్రాఫర్లు అభినందించారు.

# చేనేత హస్తకళలను ప్రోత్సహించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల జులై 05 (ప్రజా మంటలు) :
చేనేత హస్తకళలను అందరు ప్రోత్సహించాలని జగిత్యాల మున్సిపల్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ ప్రాంగణంలో చేనేత హస్తకళల హ్యాండ్లూం , హ్యాండిక్రాఫ్ట్స్ చేనేత హస్తకాళల ప్రదర్శన స్టాల్ ను మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత హస్త కళలు పురాతనమైనవన్నారు. విభిన్న రూపాల్లో సంప్రదాయాలను దాటే చేనేత హస్తకళలను అందరూ ప్రోత్సహించి ఆదరించాలన్నారు. ప్రదర్శన ఉంచిన ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుందనీ, ప్రతి ఒక్కరూ ప్రదర్శనను సందర్శించి, ఉత్పత్తుల ను కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం నిర్వహకులు చైర్ పర్సన్ సన్మానించారు. ఈకార్యక్రమంలో 7 వార్డు కౌన్సిలర్ వల్లేపు మొగిలి రేణుక, 47 వార్డు కౌన్సిలర్ చంద్ పాషా, చేనేత హస్తకళల నిర్వాహకులు ఉన్నారు.

# క్షణికావేశం ఫలితం భార్య మరణం అనాథలైన పిల్లలు..!

**- భార్య మరణంతో జైలు పాలైన భర్త**

**- 15 సంవత్సరాల జైలు శిక్ష అనంతరం పిల్లలను కలుసుకున్న తండ్రి**




జమ్మికుంట జులై 05 (ప్రజా మంటలు) :
చిన్నచిన్న తగాదాలకు క్షణిక ఆవేశానికి పోయి ఆటు భార్య మరణం.. భర్త జైలు.. పిల్లలు అనాధాలు అయినా సంఘటన సరిగ్గా 15 సంవత్సరాల క్రితం జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన సామ సారయ్య అనే వ్యక్తి కుటుంబ తగాదాలలో అడ్డుగా వచ్చిన తమ భార్యను నెట్టివేయడంతో తలకు బలమైన గాయం తలకి తగిలి అక్కడికక్కడే మరణించడంతో భర్త సారయ్యకు యావ జీవ కారాగార శిక్ష విధించడం జరిగింది. భార్య మరణించడంతో వీరికి ఉన్నటువంటి పిల్లలు పూజ(4)బన్నీ (3) ఇద్దరూ అనాధలు కావడంతో అప్పుడు ఉన్న పోలీసు వారు ఈ ఇద్దరు పిల్లలని జమ్మికుంట లోని స్పందన అనాధాశ్రమం నిర్వాహకులు వీరస్వామి కి అప్పగించటం జరిగింది. సరిగ్గా 15 సంవత్సరాలు జైలు జీవితం పూర్తి చేసుకున్న సారయ్య సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితాలో శుక్రవారం విడుదల కావడంతో స్పందన అనాధాశ్రమానికి వచ్చి నిర్వాకుడు వీరస్వామి చేతుల మీదుగా పిల్లలను తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం పిల్లలు పూజ డిగ్రీ ఫైనల్ ఇయర్, బన్నీ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఇన్ని రోజులు అనాధలుగా ఉన్నటువంటి పిల్లలు అటు తల్లిని కోల్పోయి తండ్రిని జైల్లో ఉండి ఏమి లేని అనాధలుగా పెరిగినటువంటి పరిస్థితు ల్లో అన్ని తానై పెంచిన స్పందన నిర్వాహకులు వీరస్వామి పిల్లలను తన తండ్రికి అప్పగిస్తున్నప్పుడు భావోద్వేగానికి గురి అయ్యి నాడు. సమాజానికి ఒక్క సూచన చేశారు క్షణిక ఆవేశాలకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకొని పిల్లలను అనాధలు చేయవద్దని సూచించారు.

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్




ఎల్కతుర్తి జులై 05 (ప్రజా మంటలు) :
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఉదయం 9:00 గంటలకు ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రణీత్ గౌడ్ ను ఎల్కతుర్తి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు. అక్రమ అరెస్టులను ఖండించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ ఎట్లాంటి కార్యక్రమం పిలుపులు లేకపోయినా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వుట్కూరి ప్రణీత్ గౌడ్ ను ఎల్కతుర్తి మండలం పోలీస్ వారు శుక్రవారం ఉదయం అరెస్టు చేయడం, జరిగింది. ఉదయం 6 గంటలకు హసన్పర్తి పోలీస్ వారు జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ నురాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమనీ, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇట్లాంటి పురనావృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## చిన్నారి విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణి

సికింద్రాబాద్, జూలై 05 (ప్రజామంటలు) :
సికింద్రాబాద్ లోని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సికింద్రాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారి విద్యార్థులకు ఆట వస్తువులు, స్టేషనరీ వస్తువులను అందచేశారు. అలాగే రోడ్ల పక్కన దుర్భర జీవితం గడుపుతున్న సంచార జాతుల కుటుంబాల చిన్నారులకు జన్మదిన వేడుకలను నిర్వహించి, వారికి అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు హరీష్, అఖిల్, శుభం, గౌతమ్, శివ, సిద్ధార్థ, వితేశ్, వంశీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 75వ ఇందిరా వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల రూరల్ జులై05 (ప్రజా మంటలు) :
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 75 వ ఇందిరా వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. జగిత్యాల మండలం కల్లెడ గ్రామంలో ఫారెస్ట్ ఏరియాలో 75 వ ఇందిరా వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా 45 లక్షల మొక్కలను జగిత్యాల జిల్లాకు టార్గెట్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ రోజు వెయ్యి మొక్కలు నాటడం జరిగిందని, ఇంతకుముందు 5 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, 15 లక్షల మొక్కలకు ఫిట్టింగ్ పూర్తి అయిందని ఆయన అన్నారు. ఆగస్టులోగా టార్గెట్ ను పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మొక్కలను నామ మాత్రం కాకుండా నాణ్యమైనవిగా, మొక్కలను రక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నీ శాఖల వారిని భాగస్వామ్యం చేయుటకు ఇప్పటికే పాఠశాల విద్యార్థులను, అటవీ శాఖ అధికారులచే మొక్కలు నాటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఎవరైనా నాటిన మొక్కలను, చెట్లను కానీ కట్ చేసినట్లయితే వారిపై కేసును పెట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాంలను మహిళా శక్తి కుట్టు కేంద్రాల ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఎస్. జి. హెచ్ మహిళలకు మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రఘువరన్, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు గోదాల సంపత్ అంత్యక్రియల్లో పాల్గొన్న జె ఎస్ ఆర్

### పార్టీ జెండా కప్పి కన్నీటి వీడ్కోలు పలికిన బీజేపీ శ్రేణులు



భీమదేవరపల్లి జూలై 05 (ప్రజామంటలు) :
మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గోదల సంపత్ యాదవ్ అంతిమ యాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులతో కలసి పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పి కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం పాడే మోసి, పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బీజేపీ పార్టీలో వ్యక్తిగతంగా అప్పుడైన సంపత్ మరణం తీవ్రంగా కలచి వేసిందని అన్నారు. వారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సంపత్ మృతి తీరని లోటని వారి ఆత్మ కి శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ అంతిమ యాత్రలో బీజేపీ నాయకులు మాచర్ల కుమారస్వామి, పైడిపల్లి పృథ్వి రాజ్ గౌడ్, సదానందం, సమ్మయ్య, కిషన్, రాజు, సాయి, నవీన్, వికాస్, అభిమానులు, గ్రామస్తులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను, చెన్నారెడ్డిని కలిసిన టి ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులుఇంగే భాస్కర్ రైతు సమస్యలపై వినతి పత్రం

ఎల్కతుర్తి జులై 05 (ప్రజా మంటలు) :
తెలంగాణ రైతు రక్షణ సమితి(టీఆర్ఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఆ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారు రైతు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అన్నదాత శ్రేయస్సు కోసం రాష్ట్ర సర్కారు పని చేయాలని కోరారు. స్వామినాథన్ కమిటీ సూచన ప్రకారం న్యాయంగా పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, ప్రకటించిన ఎంఎస్పీకి చట్ట భద్రత కల్పించాలని కోరారు.
పంటల బీమా పథకం పంట నష్టం జరిగిన 30 రోజులలో..జరిగిన నష్టానికి తక్కువ కాకుండా చెల్లించాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూలీలతో సంబంధం ఉన్న అన్ని వ్యవసాయ పనులకు సంబంధించి రైతులకు 50% ఖర్చు భరించే విధంగా అనుసంధానం చేయాలని రిక్వెస్టు చేశారు. రైతు ప్రైవేటు అప్పుల బారిన పడకుండా రూ.3 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కర్షకుడికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి(టీఆర్ఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, సంఘం నాయకుడు సురావు బాపురావు, వివిధ జిల్లాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.



### కుక్కలకు ఉచిత ఆంటీ రాబిస్ టీకాలు

# తప్పనిసరిగా వేయించాలి

### - వెటర్నరీ డాక్టర్ మాలతి




భీమదేవరపల్లి జూలై 05 (ప్రజామంటలు) : ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా జులై 6 వ తేదీ శనివారం మండల కేంద్రంలో ఉ. 9 గం.ల నుండి భీమదేవరపల్లి పశువైద్య కేంద్రంలో కుక్కలకి ఉచిత ఆంటీ రాబిస్ టీకాలు వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ మాలతి తెలిపారు. జంతువులు అంటే ఇష్టపడని వారు ఉండరని, వాటితో మనుషులకు విడదీయరాని అనుబంధం ఉంటుందని అన్నారు. అయితే కుక్కల నుండి రేబిస్ వ్యాధి గోజాతికి, మనుషులకు సంక్రమించే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా పెంపుడు జంతువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వాటికీ సకాలంలో టీకాలు వేయించడం వల్ల వాటి నుండి వ్యాధి సంక్రమణ నిరోదించవచ్చుని అన్నారు. ఏటా జూలై 6 న "ప్రపంచ జూనోసిస్ డే" ని పురస్కరించుకొని పెంపుడు కుక్కలకి ఆంటీ రేబిస్ టీకాలు వేయడం జరుగుతుందన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు




భీమదేవరపల్లి జూలై 05 (ప్రజామంటలు) : రాష్ట్రవ్యాప్తంగా టీచర్ల బదిలీ ప్రక్రియలో భాగంగా జెడ్ పి హెచ్ఎస్ మరియు పిఎస్ రంగాపురం పాఠశాల లో సుదీర్ఘకాలం విద్యా బోధన అందించిన అధ్యాపకులు ప్రభుత్వ ప్రమోషన్ లో భాగంగా జరిగిన బదిలీలలో ఇతర పాఠశాలలకు వెళ్లిన అనిత, చెల్పూర్ శర్మ, లక్ష్మి, సదానందంలకు ఇరు పాఠశాలల అధ్యాపక బృందం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలో భాగంగా బదిలీలు సహజమని, వారి సేవలు మర్చిపోలేనివని అన్నారు. ఎక్కడ పని చేసిన బాధ్యతలను మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు శ్రీదేవి, రఘు, మాధవి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రవీందర్, మార్కండేయ, రాణి, మమత పాల్గొన్నారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్స్ రేణుక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరం పై జిల్లా పోలీసుల దాడులు

### 6 లీటర్ల గుడుంబా పట్టివేత, 90 లీటర్ ల బెల్లం పానకం ధ్వంసం

### గుడుంబా రహిత జిల్లా గా మార్చడమే జిల్లా పోలీసుల లక్ష్యం



జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 05 (ప్రజా మంటలు) గుడుంబా రహిత జిల్లాగా జగిత్యాలను చూడాలనే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ తండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు,ఎక్సైజ్ శాఖ వారితో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ యొక్క దాడిలో 6 లీటర్ల గుడుంబాను,90 లీటర్ ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాని ధ్వంసం చమచేశారు. ఈ సందర్భంగా ఎస్సై అనీల్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు., గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది కుటుంబాలను చిన్నబిన్నం చేసుకొని చివరకి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన, అమ్మిన వెంటనే పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క తనిఖీల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినోద్ రాథోడ్, ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75 వ వన మహోత్సవం



గొల్లపల్లి జులై 05 (ప్రజా మంటలు) : గొల్లపెల్లి మండలం కేంద్రంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీరామ చంద్రా ఆలయ ఆవరణలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు అనంతరం రామచంద్రాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని,నాటిని ప్రతి మొక్కను ఇంట్లో ఒక సభ్యుడిగా చూసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్క నిశాంత్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ లంబ ధనవ్వ లక్ష్మణ్ మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రాజేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు, భీమ సంతోష్, రాజారావు వెంకటేష్ గౌడ్ రాజేశ్వర్ రంగు శ్రీనివాస్ గౌడ్ గురుజల బుచ్చిరెడ్డి, నెరెల్ల మహేశ్ ,రమేష్ రెడ్డి రామచంద్ర ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య,తహసిల్దార్ జమీర్, మండల పరిషత్ ప్రత్యేక అధికారి సాయిబాబా,ఎంపీడీవో రాంరెడ్డి,ఎంపీఓ సురేష్ రెడ్డి,ఏపిఓ వేణు,ఏపిఎం త్రివేణి, పంచాయతీ కార్యదర్శి మధు, అంగన్వాడీ టీచర్స్, హరిప్రియ,అనంతలక్ష్మి, జల,ఆశ వర్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేస్తున్న

## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి..

### ఎంపిటిసి అందే స్వప్న



చిగురుమామిడి జూలై 05 (ప్రజా మంటలు) : ఇందుర్తి -నుండి గాగిరెడ్డి పల్లి మీదుగా సుందరగిరి డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాదంతో, తీవ్ర జాప్యం జరుగుతుందని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎంపీటీసీల పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లన ఇందుర్తి ఎంపిటిసి అందే స్వప్న ... వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించరు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అందే స్వప్న మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్న మూలంగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. అనేక ప్రమాదాలు సంబవిస్తున్నాయి. సదరు కాంట్రాక్టర్ ఒక్క పని కూడా పూర్తి చేయ కుండా అక్కడ కొంత పనిచేసి వదిలేయడం వల్ల గ్రామంలో చాలా ఇబ్బందులు గురవుతున్నం, . ఇందుర్తి హైస్కూల్ నుండి సంగోజిపేట చెరువు కట్ట వరకు కంకర పోసి వదిలి వేసినారు. గాగిరెడ్డిపల్లి – సుందరగిరి గ్రామాల మధ్య సింగిల్ రోడ్డు మాత్రమే వేసి, మిగితా సగం వదిలివేసినారు. కావున ఈ డబుల్ రోడ్డు పని అస్తవ్యస్థంగా నడుస్తున్నందున ఈ కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి – 1ఎంపీటీసీ అందే స్వప్న చిన్న స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరంపై జిల్లా పోలీసుల దాడులు..

### 6 లీటర్ ల గుడుంబా పట్టివేత, 90 లీటర్ ల బెల్లము పానుకము ధ్వంసం..



ఇబ్రహీంపట్నం జూలై 5 (ప్రజా మంటలు) : గుడుంబా రహిత జిల్లాగా జగిత్యాలను చూడాలనే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ తండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు మరియు ఎక్సైజ్ శాఖ వారితో సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క దాడిలో 6 లీటర్ల గుడుంబాను,90 లీటర్ ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాని ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది కుటుంబాలను చిన్నబిన్నం చేసుకొని చివరకి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన, అమ్మిన వెంటనే పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వినోద్ రాథోడ్, ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం..

### ఖబర్దార్ కౌశిక్ రెడ్డి - దళిత బహుజన నాయకుల హెచ్చరిక..



చిగురుమామిడి జూలై 5 (ప్రజా మంటలు) : హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జిల్లా పరిషత్ సమావేశములో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ పై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి మాటలకు నిరసనగా చిగురుమామిడి మండల కేంద్రములో బస్టాండ్ వద్ద ధర్నా నిరహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి పార్లమెంటరీ విధానం మీద గౌరవం లేదని, వీధి రౌడీలా చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. బలహీన వర్గాలంటే చులకన భావమన్నారు. గీకురు రవీందర్ పోలీస్ నౌకరి వదిలి పెట్టి తెలంగాణ ఉద్యమం చేసినవాడని, కష్టపడి రాజకీయంగా ఎదిగి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే నాయకుడని అన్నారు. ఉద్యమ కారుల మీద రాళ్లు రువ్వి, స్వార్థ రాజకీయం కోసం పదవుల పార్టీ మారిన చరిత్ర నీదని, ఉద్యోగాలు పెట్టిస్తానని డబ్బులు వసూలు చేసిన మోసకారివని దుయ్య బట్టారు. ఎమ్మెల్యేగా గెలిపించకుంటే కుటుంబ సభ్యులం సామూహికంగా విషం తాగి చస్తామని బ్లాక్ మెయిల్ చేసి గెలిచినోడివని ఏద్దేవా చేశారు. మా బహుజన బిడ్డకు బేషరుతుగా క్షమాపణ చెప్పకుంటే గ్రామల్లో తిరుగనివ్వమని, దళిత బహుజనులం నీ రాజకీయ గోరీ కడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి అంజయ్య, బోయిని వంశీకృష్ణ, జిల్లా ఫిషరీష్ డైరెక్టర్ జక్కుల బాబు, సొసైటీ అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్, గట్టు శ్రీనివాస్, పెసరు శ్రీనివాస్,దొబ్బల బాబు, బొమ్మగాని వెంకటేష్ గౌడ్,గందే రమేష్,కూరెళ్ళ కిషోర్, గట్టు రంజిత్, కూన బిక్షపతి,గట్టు సతీష్,గాజుల రాజు,పొగాకు రమేష్,గుజ్జుల రాజు,పొన్నం వెంకట్రాజయ్య,పొన్నం కనకయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

### సీనియర్ సిటిజన్స్ కు ఆరోగ్య సేవలు మెరుగు పరిచాలి




కాగజ్ నగర్ జులై 05 (ప్రజా మంటలు) : వయోధికులు–సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య సేవలపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా నిర్వాహకుల నిర్లక్ష్యంతో వారు చాలా అవస్థలు పడుతున్నారని సీనియర్ సిటిజన్స్ సంఘం ఆరోపించింది. లేవలేని, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్దుల, దివ్యాంగుల కొరకు సంచార వైద్య వాహనాల ద్వారా ఆరోగ్య సేవలు అందించే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులున్నా పట్టించుకొనే నాధుడు లేడని , నేడు కాఘజునగరు లోని వారి ఆఫీసు లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయాన్ని సంబందిత రాష్ట్ర ఉన్నతాధికారులకు, జిల్లా అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు, ఇకనైనా శ్రద్ధ తీసుకుని వయోధికులకు మెరుగైన సేవలందించాలని కోరారు, ఈసందర్బంగా నాయకులు %కాంతి% మూర్తి, నారాయణ, కలికోట రమణయ్య, యెల్లాగౌడ్, మార్త ఉపేందర్, నాగేశ్వరరావు,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలిగా మల్లీశ్వరి



జగిత్యాల జులై 5 (ప్రజా మంటలు) : బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షురాలిగా బండపెల్లి మల్లేశ్వరిని, హైదరాబాదులో బీసీ ముఖ్య నాయకుల సమావేశం ఆర్. కృష్ణయ్య నియమించారు. సమావేశంలో జగిత్యాల పట్టణానికి చెంది చాకలి కులస్తురాలైన బండపల్లి మల్లేశ్వరి వివిధ సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైనందుకు, బిసిలను చైతన్యపరిచినందుకు, వివిధ బి.సి ఉద్యమాల్లో పాల్గొన్నందుకు గాను బండపెల్లి మల్లీశ్వరి ని జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షురాలుగా నియమించనైనది. బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు బండపెల్లి మల్లేశ్వరి ని జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షురాలిగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ వీరిని నియమించనైనది.

### బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణ వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



సికింద్రాబాద్, జూలై 05 (ప్రజామంటలు) : ఈనెల 9 మంగళవారం జరిగే బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకల ఆహ్వాన లేఖను శుక్రవారం నిర్వాహకులు వెస్ట్ మారెడ్ పల్లిలోని నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు, ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే అన్నదానం కార్యక్రమానికి కూడా హాజరుకావాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామాల శేషు కుమారి, అన్నదానం నిర్వాహకులు టి లతా ముదిరాజ్ బాసలక్ష్మి స్వర్ణ జ్యోతి రాణి కౌర్ నాగలక్ష్మి అరుణ దుర్గ పాల్గొన్నారు.

# ప్రతి వారం డ్రై డే పాటించాలి

### స్టూడెంట్స్ కు ఎంటమాలజీ సిబ్బంది అవేర్నెస్




సికింద్రాబాద్, జూలై 05 (ప్రజామంటలు) : డ్రై డే సందర్భంగా జీహెచ్ఎమ్సీ ఎంటమాలజీ సిబ్బంది బోలాక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు దోమల నివారణ పై అవేర్నెస్ నిర్వహించారు. ప్రతి వారం ఇల్లు ,కార్యాలయ ఆవరణలో నీరు నిల్వ లేకుండా మొత్తం క్లియర్ చేయాలని వారు సూచించారు. నీటి నిల్వ వలన దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ఎంటమాలజీ సూపర్ వైజర్ ఎస్. రాజేందర్ రెడ్డి, కరస్పాండెంట్ డా.మంచాల శ్రీనివాసులు, సిబ్బంది ఎల్లయ్య, శ్యాంసుందర్, మీర్జా అన్సారీ బేగ్ పాల్గొన్నారు.

### శ్రీశ్రీ కళావేదిక జాతీయ యువజన ఉపాధ్యక్షులుగా గాలిపెల్లి చోళేశ్వరాచారి



గోళ్లపాలలి జులై 05 (ప్రజా మంటలు) : గొల్లపల్లి మండల లోని రాఘవపట్నం గ్రామానికీ చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, కవి, రచయిత, విశ్లేషకుడు గాలిపెల్లి చోళేశ్వరాచారి ఈ సందర్భంగా ఆచార్య మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ బోయ భీమన్న జీవిత సాఫల్య, గుర్రం జాషువ ప్రభుత్వ పురస్కార గ్రహీత, కవి సామ్రాట్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా" కత్తిమండ ప్రతాప్ నియమించారు నాపై పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని నిలబెడుతూ ఎందరో యువ కళాకారులను, కవులను ఈ సమాజంలో వారికి తగు గౌరవాన్ని వారిలోని ప్రతిభను వెలుగులోకి తీసే ప్రయత్నం చేస్తానని అన్నారు. కవిత్వం రాస్తూ ఎవరిచే గుర్తింపబడని కవులను శ్రీశ్రీ కళావేదిక ద్వారా వారి కలాన్ని , గలాన్ని వినిపిస్తానని నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి మంద ప్రతాప్ మరియు జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షులు ఈశ్వరీ భూషణం జాతీయ మహిళా అధ్యక్షులు చిట్టెం లలిత, జాతీయ మీడియా కన్వీనర్ నూక సంపత్ కి మరియు నాకు తోడ్పటు అందించిన ప్రతి ఒక్క సాహితీ మిత్రునికి నాయొక్క కృతజ్ఞతలు వందనాలు. ఈ సందర్భంగా జాతీయ సభ్యులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, డాక్టర్ చిర్ర సతీష్, దేగ విజయ్ పాటు యువజన కమిటీ సభ్యులు తాటి హరీష్, వద్దే సుధాకర్ , కమిటీ సభ్యులు అక్షిత, భానుశ్రీ,రవి సునీల్ యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. చోలేశ్వర్ చారి. సాహితీరంగంలో ఎదుగుతున్న క్రమంలో రాఘవపట్నం గ్రామస్తులు,తోటి మిత్రులు బంధువులు యువకులు హర్షం వ్యక్తం చేశారు.

# కృష్ణా,గోదావరి జలాలపై అధ్యయనం చేయాలి

**వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా చూడాలి**

**అప్పుడూ ఇరు తెలుగు రాష్ట్రాలకు ప్రయజనం**



విజయవాడ,జూలై 5 (ప్రజా మంటలు): ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న అతిపెద్ద సమస్యల జల వివాదం. జలాల పంపిణీపై స్పష్టత లేకుండా పోయింది. కేంద్రం కూడా నాన్చివేత ధోరణి అవలంబించింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యులన్ కూడా ఎటూ తేల్చలేదు. దీంతో రాయలసమీా, దక్షిణ తెలంగాణ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. కృష్ణా జలాల అంశంలో దక్షిణ తెలంగాణ, రాయలసీమ వాసుల పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు బాగా పడి కృష్ణమ్మ పొంగుతున్నా వాటిని ఉపయోగించుకనే పరిస్థితి లేకుండా పోయింది. వృధా నీటిని సముద్రంలోకి పంపడం ద్వారా నోరెళ్లబెడుతున్నాము. జల జగడాలకు సంబంధించి ఇరువురు సిఎంలు ముందుగా ఈ అంశం పరిగణనలోకి తీసుకోవాలి. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోనూ, రాయలసీమలోనూ పెండింగ్ ప్రాజెక్టులు గాని కొత్త ప్రాజెక్టులు గాని పట్టాలెక్కాలంటే ట్రిబ్యునల్ తీర్పులతో ఇప్పట్లో సాధ్యం కాదు, ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో రాజీపడి వ్యవహరిస్తేనే అది సాధ్యమవుతుంది. వాస్తవంలో నీటి లభ్యత ఎంత అనేది ముందుగా అంచనాకు రావాలి. నీటి లభ్యత ఎక్కువగా ఉన్నపుడు లేక తక్కువగా ఉన్నపుడు ఆ మేరకు ఇరు రాష్ట్రఉల వాడుకోవాలన్న ప్రతిపాదనలు సిద్దం చేసుకోవాలి. అప్పుడే గొంతెండిపోతున్న దక్షిణ తెలంగాణ ప్రాంత ప్రజలతో పాటు నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమకు నీటి సమస్య తీరగలదు. పాలమూరులో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపుల్లో బ్రేక్ పడింది. ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కలిసినపుడు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కోరారు. నీటి కేటాయింపులు జరిగితే తప్ప ఆ ప్రాజెక్టు ముందుకు సాగదు. ఆంధ్రప్రదేశ్ సహకరిస్తే గాని ఇది సాధ్యం కాదు. మరోవైపు ఆంధప్రదేశ్‌కు చెందిన కెసి కెనాల్‌కు నీటి కేటాయింపులు ఉన్నాయి. 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు గల ఈ పథకానికి కేవలం 1.25 టియంసిలు నీటి సామర్థ్యం గల సుంకేసుల బ్యారేజీ ఒక్కటే దిక్కు. 20 టియంసిల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలంటే తెలంగాణ భూభాగం లో ముంపు వస్తుంది. తెలంగాణ అనుమతి ఇస్తేనే ముందుకు సాగుతుంది. రెండు రాష్ట్రాలకు ఉపకరించే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం జరగాలన్నా తెలంగాణ ఆమోదం తప్పనిసరి. ఇలా పరస్పరం పీటముడి వేసుకున్న సమస్యలు ఇందులో ఉన్నాయి. శ్రీశైలం జలాశయానికి 2040 టియంసిల జలాలు వస్తే, 1330 టియంసిల నీళ్లు సముద్రం పాలయ్యాయి. రెండు రాష్ట్రాలు సఖ్యతగా ఉండివుంటే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు నికర జలాలు 811 టియంసిలు పోగా, క్యారీ ఓవర్ కింద అనుమతించిన 150 టియంసిలు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నిల్వ చేసుకొని ఉండవచ్చు. అదే జరిగివుంటే 2024 వేసవిలో హైదరాబాద్ జంటనగరాల తాగునీటి కోసం సాగర్ నుండి ఎత్తిపోతలు తప్పేవి. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు ఈ సంక్షోభం కొనసాగకుండా తెరదించవలసిన కర్తవ్యం ముఖ్యమంత్రులుగా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి మీద ఉంది. రాజకీయ ప్రయోజనాలు విస్మరించి, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరితేనే ప్రయోజనం ఉంటుంది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుతో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదన ఉంది. అయితే ఈ అన్యాయం బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి వాటాలు పంచినపుడు జరిగిందనే అంశం విస్మరించ కూడదు. రాయలసీమ వాసులు తమకూ అన్యాయం జరిగిందనే భావనతో ఉన్నారు. బచావత్ ట్రిబ్యునల్ కూడా 1969కి నిర్మింపబడిన లేక నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాతిపదికగా తీసుకొని కృష్ణా జలాలను బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేసింది. తదుపరి 2004లో వచ్చిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా బచావత్ ట్రిబ్యునల్ పంపిణీ చేసి, వినియోగంలో ఉన్న నీటి కేటాయింపుల జోలికి వెళ్లలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎలాంటి తీర్పు ఇస్తుందో తెలియదు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ మరొక 448 టియంసిల నికర మిగులు జలాలు బేసిన్ మొత్తం మీద ఉంటాయని అంచనా వేసింది. సుప్రీంకోర్టు స్టేతో ఉన్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలుకు రావచ్చు. అదే జరిగితే కృష్ణలో మరొక 285 టియంసిల నీళ్లను ఎగువ రాష్ట్రాలు తన్నుకుపోతాయి. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఏకంగా 170 టియంసిలు కేటాయించింది. పైగా ఆల్మట్టి ఎత్తు 525 మీటర్లకు పెంచుకొనే వెసులుబాటు కల్పించింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు నికరంగా దక్కేది కేవలం 38 టియంసిలు మాత్రమే. కాగా విద్యుదుత్పత్తి పేర మహారాష్ట్ర పశ్చిమ కనుమల నుండి ఎంత నీరు సముద్రం పాలు చేస్తోందో గణాంకాలు లేవు. ఈ కారణంగా ముందుగా గోదావరి, కృష్ణా జలాలలను అవసరం మేరకు ఎలా ఉపయోగించుకోవాలన్నది ఆలోచన చేయాలి. దీనివల్ల ఇరు ప్రాంతాల ప్రజలకు మేలు జరగగలదు.

## బిజెపి కొత్త అధ్యక్షుడి కోసం కసరత్తు !

**కొలిక్కి రాని ఎంపిక వ్యవహారం**

**ఎవరికి వారే తీవ్రంగా ప్రయత్నాలు**

హైదరాబాద్,జూలై5 (ప్రజా మంటలు): బీజేపీ మూల సిద్దాంతాలకు భిన్నంగా భారత రాజకీయాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో మోడీ ద్వయం ఎప్పటికప్పుడు అవసరమైన ఎత్తులు వేస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలంతా బిజెపి వైపు ఆకర్శితులు అయ్యేలా చేసుకోగలుగుతున్నారు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టగలిగే సమర్థులను వెదుకుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలంగాణలో కొత్త అధ్యక్షుడి ఎంపిక జరగాల్సి ఉంది. ఎపిలో ఎంపిగా పురందేశ్వరి గెలుపొంది నందున ఆమెకు ఏదైనా కీలక పదవి అప్పగించే పరిస్థితి ఉందని అంటున్నారు. అలా జరిగితే ఇరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల అసవరం ఏర్పడుతుంది. లేకుంటే తెలంగాణకు మాత్రం నియామకం తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కొత్త అధ్యక్షుల నియామకం కేవలం ఆషామాషీగా చూడడం లేదు. బండి సంజయ్ అధ్యక్షుడిగా వచ్చిన తరవాతనే బిజెపి క్షేత్రస్థాయిలో వేళ్లానుకుంది. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంలో బండి సంజయ్ పడ్డ కష్టం మరెవరూ గతంలో పడివుండరు. ఎపిలో సోము వీర్రాజు కూడా కొంత దూకుడు ప్రభావం కలసి వచ్చింది. ఈ ఇద్దరినీ మార్చాక ఇప్పుడు మళ్లీ కొత్తవారిని తీసుకోక తప్పడం లేదు. తెలంగాణలో కవితకు, కెసిఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా బండి సంజయ్ తెగించి పోరాడాడు. ఎన్నికల సమయంలో పార్టీని బలోపేతం చేసిన వ్యక్తిని కాకుండా గతంలో పనిచేసిన కిషన్ రెడ్డిన నియమించడంలో ఔచిత్యం ఏమీ లేదు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చూసేలా బిఆర్‌ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి అవగాహన జరిగిందన్న ప్రచారం సాగింది. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారనే ప్రచారం బండి సంజయ్ బాగా ముందుకు తీసుకుని వెళ్లారు. గ్రామాల్లో కూడా కమలదళం జెండాలు ఎగిరాయి. బండిని తప్పించరని భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనల తరవాత కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. ఆయన కేంద్రమంత్రి కావడంతో ఇప్పుడు మరోమారు కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. అయితే బిజెపిలో పోటీ బాగా ఉంది. డికె అరుణ, దర్మపురి అర్వింద్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, రామచంద్రరావు తదితరులంతా పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా చీల్చడమో, లొంగదీసుకోవడమో చేయగలిగిన శక్తి మోదీకి ఉన్నదని గత పరిణామాలు నిరూపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎందుకంటే దేశంలో మోడీ మార్క్ రాజకీయాలు చూస్తుంటే నిజమే కావచ్చన్న అభిప్రాయం కలగక మానదు. తెలంగాణలో 8 పార్లమెంట్ సీట్లు రావడం, బిఆర్‌ఎస్ క్రమంగా బలహీన పడడంతో ఇప్పుడు సమర్థుడైన వ్యక్తిని అధ్యక్షుడిని చేయాల్సి ఉంది. అందుకే బిజెపి ఆచాఇతూచి అడుగులు వేస్తోంది.

## సంపత్ మరణం బీజేపీకి తీరని లోటు

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**ఫోన్ లో మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శ**



భీమదేవరపల్లి జూలై 05 (ప్రజామంటలు) : బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోదల సంపత్ మరణం బిజెపి పార్టీకి తీరనిలోటని చరవాణిలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ, పరామర్శించారు. మాజీ మంత్రి బీజేపీ జాతీయ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఫోన్ లో పరామర్శించి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు. గొదల సంపత్ భౌతిక కాయాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గోదల సంపత్ పార్థివ దేహంపై బీజేపీ జెండా కప్పి నివాళులు అర్పించారు. మండల ప్రధానకార్యదర్శి గోదల సంపత్ కొత్తకొండ గ్రామంలో జన్మించి టీడీపీ పార్టీలో అనేక సం.లు పోరాటం చేసి గత 6 సంవత్సరాల నుండి బీజేపీ జెండా పట్టుకొని అనేక ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తు ప్రయాణం సాగిస్తున్నారు. ఎంపీ ఎలక్షన్లల్లో బండి సంజయ్ కుమార్ గెలువాలని కొత్తకొండ గ్రామంలో తనవంతు కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, గద్ద సమ్మయ్య, హుస్నాబాద్ టౌన్, రూరల్ అక్కన్నపేట మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, వెల్దండి రాజేందర్ ప్రసాద్, రామంచ మహేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు. ఊసకోయిల కిషన్, ప్రధానకార్యదర్శి గుండెల్లి సదానందం, శ్రీరామోజు శ్రీనివాస్, అంబీర్ కవిత, వేణు, కర్ణాకర్, పిల్లి రవి, అయిత సాయి, దొంగల రాణా, బొజ్జపురి పృథ్వి, రాంబాబు, కంకల సదానందం, పొడపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్



జగిత్యాల జులై 05 (ప్రజా మంటలు) : జిల్లా జెడ్పి చైర్ పర్సన్ పదవి కాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ను జెడ్పి స్పెషల్ అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రఘువరన్ పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



జగిత్యాల (అగ్నిమాపక కేంద్రం) ఫైర్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన ఎస్సై కృష్ణకాంత్, తన సిబ్బంది ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## లెప్రసీ వ్యాధి గ్రస్థులకు హెల్త్ కిట్స్ అందించిన ఎన్టీపీసీ



సికింద్రాబాద్, జూలై 05 (ప్రజామంటలు) : నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ ) సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా శుక్రవారం 60 మంది లెప్రసీ వ్యాధి పేషంట్లకు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ కిట్ లను అందచేశారు. భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థ లెప్రా కేర్ సొసైటీ సహకారంతో సమగ్ర వైకల్య నివారణ పేరున ఏర్పాటు చేసిన ప్రత్యేక శిభిరంలో ప్రాంతీయ కేంద్ర కార్యాలయ జనరల్ మేనేజర్ ఎస్ఎన్ పాణిగ్రాహి మాట్లాడుతూ..లెప్రసీ వ్యాధిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే ట్రీట్మెంట్ ఈజీ అవుతుందన్నారు. డాక్టర్ల సూచనలను పాటిస్తూ, ట్రీట్మెంట్ క్రమం తప్పకుండ తీసుకోవాలని కోరారు. సిటీలో మరిన్ని క్యాంపులు ఏర్పాటు చేసి, రెండు వేల మందికి హెల్త్ కిట్స్ ను అందచేయాలనేది తమ లక్ష్యమని అన్నారు.

## హాసన్ పర్తి ప్రజాప్రథనిధులకు ఎమ్మెల్యే సన్మానం



హాసన్ పర్తి జులై 05 (ప్రజా మంటలు) : హనుమకొండ హాసన్ పర్తి మండల ఎంపీడీవో కార్యాలయం నందు జడ్పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు ఆత్మీయ వీడుకోలు కార్యమానికి ముఖఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు.

ఎంపీడీవో కార్యాలయం వారు బొకే ఇచ్చి స్వాగతం పలికిన అనంతరం వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి తదనంతరం పదవి కాలం ముగిసిన సందర్భంగా పదివి కాలంలో వారు ప్రజలకు చేసిన సేవలను గుర్తించి వారిని శాలువాలతో సత్కరించి, వర్ధన్నపేట ఎమ్మెల్యేకేఆర్ నాగరాజు ఆత్మీయ వీడుకోలు పలికారు.

ఈ ఆత్మీయ వీడుకోలు ఎంపిపి కేతపాక సునీత - రాజు, జడ్పిటిసి రేణుకుంట్ల సునీత, వైస్ ఎంపిపి బండ రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసిలు ఆకుల ఇంద్రయ్య, బండారి రజిత, కొయ్యాడ దీపిక, గౌరు సుమతి, వల్యకొండ హరికంత్ రావు, జట్టి మంజుల, పల్లె విజయ, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎపిమ్, ఏపీవో, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ ఆయన జయంతి సందర్భంగా నివాళి

విజయవాడ,జూలై 5 (ప్రజా మంటలు): భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.'జ్ఞానపీఠ అవార్డు' గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్య్ర సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్న ప్పుడు మధ్యలోనే చదుపు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రె స్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉప సంపాద కుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరా బాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు. పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది. భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్న ది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com